Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 239 పేజీలు 8 వెల : 5 ఫిబ్రవరి 04 మంగళవారం 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# బడ్జెట్‌లో ఎపి పేరు లేకుంటే నిధులు రానట్లు కాదు

**అనేక పథకాలకు నేరుగా నిధులు విడుదలవుతున్నాయి**

**మీడియా సమావేశంలో చంద్రబాబు వవరణ**



**న్యూఢిల్లీ:** కేంద్ర బడ్జెట్‌లో ఏపీ పేరు ప్రస్తావించలేదన్న విమర్శలపై సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. పేరు ప్రస్తావించనంత మాత్రాన రాష్ట్రానికి నిధులు రానట్లు కాదన్నారు. కొన్ని పథకాలకు ఎప్పటిలాగే నిధులు కేటాయించారని చెప్పారు. 'కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన పథకాల నిధులను గరిష్ఠంగా ఉపయోగించుకునే అవకాశం ఏపీకే ఉందని అన్నారు. ఈ మేరకు ఇదివరకే మేం ఆయా రంగాల్లో పాలసీలు తీసుకొచ్చాం. విభజన కన్నా వైకాపా పాలనలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగింది. ఈ రెండు అంశాలను ఆర్థిక సంఘానికి వివరించి నిధులు కోరతాం' అని చంద్రబాబు తెలిపారు. సోమవారం ఆయ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. భారత్ అభివృద్ధిని ప్రపంచదేశాలు గమనిస్తున్నాయని చంద్రబాబు అన్నారు. ఇటీవల దావోస్ పర్యటనలోనూ దీన్ని గమనించానని చెప్పారు. గతంలో ఐటీపై, ఇప్పుడు ఏఐపై దృష్టి పెరిగిందన్నారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐ సాంకేతికతలో భారత్ ముందుందని చెప్పారు. ప్రపంచ దేశాల్లో మన దేశం పేరు మార్మోగుతోందన్నారు. '2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ నిలుస్తుంది. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా బ్జడెట్ కేటాయింపులు ఉన్నాయి. మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. పన్ను సంస్కరణల్లో చాలా మార్పులు జరిగాయి. విద్యుత్ రంగంలో సంస్కరణలు ప్రథమంగా ఏపీలోనే జరిగాయి. ఎంఎస్‌ఎంఈ పాలసీ గేమ్‌ఛేంజర్‌గా మారబోతోంది. దేశంలో పెట్టుబడులు పెట్టడానికి చాలామంది ముందుకొస్తున్నారు. పలు రంగాల్లో భారీగా పెట్టుబడులు రాబోతున్నాయి. నూతన ఆవిష్కరణలతో పాటు మౌలిక సదుపాయాల కల్పన పెరుగుతోంది. వృద్ధిరేటు పెంచేలా ఈ బ్జడెట్ ఉంది. ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్యవేత్తల్లో భారతీయులే ప్రముఖంగా ఉంటున్నారు. సమ్మిళిత వృద్ధితోనే అభివృద్ధి సాధ్యం. ఎవరికి ఓట్లు వేస్తే మంచి జరుగుతుందో ఆలోచించాలి. దిల్లీలో వాతావరణ కాలుష్యంతో పాటు రాజకీయ కాలుష్యం కూడా ఉంది. అభివృద్ధికి దిల్లీ ఆమడ దూరంలో ఆగిపోయింది. సమస్యల వలయంలో చిక్కుకుంది. అభివృద్ధి కావాలంటే భాజపాకు ఓట్లు వేయాలి. దిల్లీలో భాజపా గెలుపు.. దేశ ప్రగతికి మలుపు.
సంపద దోచుకునేవాళ్లు కాదు.. పంచేవాళ్లు కావాలి. విభజనతోనే కాదు.. గత ప్రభుత్వ విధ్వంస విధానాలతో ఏపీ పూర్తిగా దెబ్బతింది. విధ్వంసంతో దెబ్బతిన్న రాష్ట్రానికి చేయూతనివ్వాలని కేంద్రాన్ని కోరుతున్నా. మన పరిపాలన బాగుంటే కేంద్రం చేయూత ఇస్తుంది. అప్పుడు ఏపీ అభివృద్ధి పరుగులు తీస్తుంది.
అన్ని రంగాల్లో జరిగిన విధ్వంసాన్ని ఇప్పుడిప్పుడే చక్కదిద్దుతున్నాం. ఇప్పుడిప్పుడే అభివృద్ధి దిశగా ముందుకెళ్తున్నాం' అని చంద్రబాబు అన్నారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.



## తిరుమలలో రథసప్తమి శోభ

**సుందరంగా తిరుమల ఆలయం**

**స్వామి దర్శనం కోసం విస్తృతంగా ఏర్పాట్లు**

**తిరుమల:** రథసప్తమి వేడుకలకు తిరుమల సుందరంగా ముస్తాబైంది. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు సప్తవాహనాలపై శ్రీనివాసుని దర్శనానికి వచ్చే భక్తుల కోసం తితిదే విస్తృత ఏర్పాట్లు చేసింది. మలయప్ప స్వామి ఊరేగింపు కోసం తిరుమాడ వీధులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మాడ వీధుల్లో ఏర్పాట్లను సోమవారం తితిదే ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తదితరులు పరిశీలించారు. గ్యాలరీల్లో అన్న ప్రసాదం పంపిణీ, తాగునీరు, మరుగుదొడ్లు, షెడ్లు వంటి సౌకర్యాలను తనిఖీ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు, విజిలెన్స్ సమన్వయంతో మాడ వీధుల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. అనంతరం ఈవో శ్యామలరావు మీడియాతో మాట్లాడుతూ.. రథసప్తమికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు చెప్పారు. 2 నుంచి 3 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్టు తెలిపారు. భక్తులకు ఎండ వేడి తగలకుండా షెడ్లు ఏర్పాటు చేశామని, మాడ వీధుల్లో ఉన్న భక్తులకు నిరంతరాయంగా అన్న ప్రసాదం పంపిణీ చేస్తామన్నారు. మంగళవారం రాత్రి చంద్రప్రభ వాహన సేవ వరకు అన్న ప్రసాదాల పంపిణీ నిరంతరాయంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా ఉంచనున్నట్టు తెలిపారు. గతేడాదితో పోలిస్తే ఈ సారి రెండు రెట్లు అధిక భద్రత కల్పిస్తున్నట్టు వివరించారు.

## చంద్రబాబుతో నటుడు సోనూసూద్ భేటీ

**ట్రస్ట్ తరపున నాలుగు అంబులెన్సుల అప్పగింత**

**సూద్‌ను అబినందించిన సిఎం చంద్రబాబు**



**అమరావతి:** సీఎం చంద్రబాబును నటుడు, 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకుడు సోనూసూద్ సోమవారం అమరావతిలోని సచివాలయంలో కలిశారు. ఏపీ ప్రభుత్వానికి సోనూసూద్ ఫౌండేషన్ నాలుగు అంబులెన్స్‌లను అందించింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును కలిసిన సోనూసూద్.. ఫౌండేషన్ అంబులెన్స్‌లను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించారు. అనంతరం నాలుగు అంబులెన్స్‌లను సీఎం ప్రారంభించారు. మర్యాద పూర్వకంగా తనను కలవడానికి వచ్చిన సోనూసూద్‌ను ఈ సందర్భంగా చంద్రబాబు అభినందించారు. ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' భాగస్వామి అయినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వాహనాలు అందించినందుకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కరోనా సమయంలో ఆయన చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. సీఎం చంద్రబాబుతో భేటీ అనంతరం సోనూసూద్ మీడియాలో మాట్లాడారు. 'ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ ఫెసిలిటీ అభివృద్ధి చేయడంలో మా వంతు కృషి చేస్తున్నా. చాలా మంది అంబులెన్స్‌లు కావాలని అడిగారు. అందుకే ఎమర్జెన్సీ లైఫ్ సేవింగ్ కోసం వాటిని అందిస్తున్నా. ఏపీ ప్రజలు నా హృదయానికి చాలా దగ్గరగా ఉంటారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది.

## ఇంజనీరింగ్ కాలేజీల్లో నాణ్యత పెంచండి

**గత పాలకుల కారణంగా విద్యావ్యవస్థ నిర్వీర్యం**

**యాజమాన్యాలకు మంత్రి లోకేశ్ సూచన**



**అమరావతి:**రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశా లల్లో నాణ్యత పెంచడంపై యాజమాన్యాలు దృష్టి సారించాలని మంత్రి లోకేశ్ సూచిం చారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా విద్యావ్యవస్థ నిర్వీర్యమైనందున... ప్రాథమిక స్థాయి నుంచే పరివర్తనకు కృషి చేస్తున్నామన్నారు. గత పదేళ్లుగా సంస్కరణలు లేని ఇంటర్ విద్యలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టామని చెప్పారు. అన్ని విద్యాసంస్థల్లో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో పెరగాల్సి ఉందన్నారు. విద్యావ్యవస్థలో నైతిక విలువలతో కూడిన సంస్కరణలు తేవాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆర్టీఎఫ్ స్కాలర్‌షిప్‌లకు సంబంధించి తొలి విడతలో రూ.788 కోట్లకు గాను, ఇప్పటికే రూ.571.96 కోట్లు విడుదల చేశామని.. రెండు, మూడు రోజుల్లో మిగిలిన రూ.216.04 కోట్లు కూడా విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలు ఉండవని.. చర్చలు, సంప్రదింపుల ద్వారానే విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ (ఔజీసజీ ఒనీ৷బఠ) స్పష్టం చేశారు. సంస్కరణలు అమలు చేసే క్రమంలో ఏవైనా తప్పులు దొర్లితే సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఉండవల్లిలోని నివాసంలో ఇంజినీరింగ్ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు లోకేశ్‌తో సమావేశమయ్యారు. కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పర్చూరి అశోక్ బాబు, వేపాడ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్లేస్‌మెంట్స్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వానికి తెలపాలని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించి ఇంజినీరింగ్ విద్య నాణ్యత పెంచేందుకు అందరి అభిప్రాయాలు తీసుకుంటామన్నారు.

## బిజెపి జిల్లాల అధ్యక్షుల నియామకం

**ఏడుగురు రెడ్డీలకు చాన్స్**

**15 మంది బీసీలకు అవకాశం**

**వైశ్యులు ఇద్దరు, కమ్మ ఒకరు**

**ఎస్సీలు ఇద్దరు, ఎస్టీలు నిల్**

**ఒకే ఒక్క మహిళకు దక్కిన చాన్స్**



హైదరాబాద్: బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా 27 జిల్లాల అధ్యక్షుల ఎంపిక పూర్తయింది. మిగతా ఆరు జిల్లాల అధ్యక్షుల ఎన్నిక త్వరలోనే జరగనుంది. ఈ జిల్లాల్లో పోటీ తీవ్రంగా ఉండటంతో పెండింగ్ లో పెట్టినట్టు సమాచారం.

27 జిల్లాలకు గాను రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఏడుగురు ఉన్నారు. అలాగే వైశ్యులు ఇద్దరు, కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఒకరు ఉన్నారు. మొత్తంగా 10 మంది ఓసీలకు జిల్లా అధ్యక్ష పదవులు దక్కాయి. 15 మంది బీసీలకు ఈ సారి అవకాశం లభించింది. వీరిలో మున్నూరు కాపులు ఆరుగురు, గౌడ కులస్తులు నలుగురు, ఇతర బీసీలు ఐదుగురు ఉన్నారు. ఇద్దరు ఎస్సీలకు బీజేపీ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ పోస్టులు లభించగా.. ఎస్టీలకు అవకాశం ఇవ్వలేదు. మొత్తంగా 27 జిల్లాల అధ్యక్షుల్లో ఒక మహిళ ఉన్నారు.

జనగామ చౌడ రమేష్, ఆసిఫాబాద్ శ్రీశైలం ముదిరాజ్, కామారెడ్డి నీలం చిన్న రాజులు, ములుగు బలరాం, మహబూబ్ నగర్ శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల యాదగిరి బాబు, మంచిర్యాల వెంకటేశ్వర్లు గౌడ్‌పెద్దపల్లి సంజీవరెడ్డి ,ఆదిలాబాద్ బ్రహ్మానందరెడ్డిలు నియమితులు అయ్యారు.

## తెలంగాణలో కులగణన చేసి చూపాం



**దేశ వ్యాప్తంగా చేపట్టాల్సిన అవసరం ఉంది**

**మోడీ మేకిన్ ఇండియా అట్టర్ ఫ్లాప్**

**నిరుద్యోగ సమస్యపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం**

**అమెరికా అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం అందని మోడీ**

**రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో రాహుల్**

**రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కిరణ్ రిజిజు**

న్యూఢిల్లీ, తెలంగాణలో కులగణన పూర్తి చేశాం.. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి.. అంటూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దేశంలో 90 శాతం జనాభా ఉన్న ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీలకు హక్కులు దక్కడం లేదంటూ పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన పూర్తి చేశాం.. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి.. అంటూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తెలంగాణ జనాభాలో 90 శాతం మంది ఓబీసీలు.. దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు ఉన్నారంటూ రాహుల్ గాంధీ వివరించారు. బీజేపీలో కూడా 50 శాతం మంది ఎంపీలు ఓబీసీ వర్గానికి చెందిన వాళ్లేనని, కానీ వాళ్లకు మాట్లాడే అధికారం లేదంటూ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టినప్పుడే ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టంచేశారు. దీని కోసం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి ప్రసంగంలో కొత్త విషయాలు లేవని.. నిరుద్యోగ సమస్యను నుంచి దేశం బయట పడలేదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా వల్ల ఎలాంటి మార్పు జరగలేదని వివరించారు. ప్రధాని మోదీ మేక్ ఇన్ ఇండియా నినాదం మంచిదే అయిన ప్పటికీ.. దాని లక్ష్యం నెరవేరడం లేదన్నారు. నిరుద్యోగ సమస్యను అప్పటి యూపీఏ ప్రభుత్వంతో పాటు ఇప్పటి ఎన్డీఏ సర్కార్ కూడా పరిష్కరించ లేదన్నారు. ఉత్పత్తి రంగంలో చైనా మనకంటే పదేళ్లు ముందుందని, భారత్ పూర్తిగా వెనకబడి పోయిందంటూ పేర్కొన్నారు. తయారీరంగంపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. మహారాష్ట్ర



## డిప్యూటి సిఎం భట్టితో బిసి కమిషన్ సభ్యుల భేటీ

**హైదరాబాద్:** డిప్యూటీ సిఎం, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో బీసీ కమిషన్ సమావేశం అయ్యింది. ఉమ్మడి జిల్లాల పర్యటనలో పలు కులాల పేరు మార్పు అభ్యంతరాలు తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ , బీసీ కమిషన్ సభ్యులు మహాత్మా జ్యోతిభాపూలే ప్రజా భవన్ లో మల్లు భట్టి విక్రమార్క తో భేటీ అయ్యారు. ఇప్పటికే బీసీ కమిషన్ 10 ఉమ్మడి జిల్లాల పర్యటన తరువాత వచ్చిన విజ్ఞప్తుల మేరకు కొన్ని కులాల పేర్లు మార్పులు, అభ్యంతరాలు స్వీకరించిన తరువాత వచ్చిన అన్ని అంశాలను వివరించారు. బిసి కమీషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి బాలలక్ష్మి రంగు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో చర్చించడం జరిగింది. వివిధ విజ్ఞప్తులను

వాటి పర్యవసానాలను మంత్రితో కూలంకషంగా చర్చించడం జరిగింది. బిసి కమిషన్ కు మరిన్ని అధికారాలు కల్పిస్తూ చట్ట సవరణ చేయాల్సిన విషయమై సవివరంగా చర్చించారు.

# తెలంగాణలో కులగణన చేసి చూపాం



అసెంబ్లీ ఎన్నికల్లో గోల్‌మాల్ జరిగిందని తీవ్ర ఆరోపణలు చేశారు రాహుల్‌గాంధీ. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయన్నారు. ఎన్నికలకు ముందు ఐదు నెలల్లో 70 లక్షల ఓటర్లను చేర్చారని, దీనిపై ఈసీ సమాధానం చెప్పాలంటూ రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఐదు నెలల్లో కొత్తగా 70 లక్షల ఓటర్లు చేర్చారని.. షిర్డీలో ఒకే భవనంలో 7000 ఓటర్లను చూపించారంటూ రాహుల్ పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు పెరిగారని.. ఈసీ ఓటర్ల డేటాను విడుదల చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు. ఇకపోతే ప్రధాని నరేంద్రమోడీకి, అమెరికా ప్రెసిడెంట్‌గా డొనాల్డ్ ట్రంప్ స్వీకారోత్సవానికి ఆహ్వానంపై ఆయన ఆరోపణలు చేశారు. దీంతో సభలో ఒక్కసారిగా కాంగ్రెస్ వర్సెస్ బీజేపీగా మారింది. రాహుల్ వ్యాఖ్యల్ని అధికార పక్షం తీవ్రంగా ఖండించింది. రాహుల్ గాంధీ వ్యాఖ్యల్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నేతృత్వంలోని బిజెపి ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. దేశ విదేశాంగ విధానానికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రకటనలు చేయవద్దని అన్నారు.

డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆహ్వానం పొందడానికి విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌ని అమెరికాకు పంపాల్సిన అసవరం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఎగతాళి చేస్తూ, ఆర్థిక విధానాలను తీవ్రంగా పరిగణించాల్సి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. 'మేము అమెరికాతో మాట్లాడినప్పుడు, మా ప్రధానమంత్రి ఆహ్వానం కోసం విదేశాంగ మంత్రిని మూడు-నాలుగు సార్లు పంపము ఎందుకంటే మాకు పొడక్షన్ సిస్టమ్ ఉండి, మనం ఈ సాంకేతిక పరిజ్ఞానాలపై పని చేస్తుంటే, అమెరికా అధ్యక్షుడు ఇక్కడికి వచ్చి ప్రధానమంత్రిని ఆహ్వానిస్తారు' అని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. దీనిపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. 'ప్రతిపక్ష నాయకుడు అంత తీవ్రమైన, ఆధారాలు లేని ప్రకటనలు చేయవద్దు. ఇది రెండు దేశాల సంబంధాలకు సంబంధించిన విషయం. ఆయన దగ్గర ఆధారాలు ఉంటే, విదేశాంగ మంత్రి ఏ ప్రయోజనాల కోసం అమెరికా వెళ్లారో చెప్పాలని సవాల్ చేశారు. రాహుల్ గాంధీ చైనా అంశాన్ని లేవనెత్తుతూ.. లడఖ్‌లో చైనా సైన్యం చొరబాటు గురించి ప్రధాని చేసిన వాదనలకి విరుద్ధంగా భారత సైన్యం వాదలు ఉన్నాయనడంపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు మాట్లాడే మాటలకు ఆధారాలు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు.

## కెసిఆర్‌కు లీగల్ నోటీసులు

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ కు లీగల్ నోటీస్ జారీ అయ్యింది. అసెంబ్లీకి గైర్హాజరు నేపథ్యంలో కేసీఆర్‌కు ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ ఇవాళ ఈ నోటీసులు పంపింది. అసెంబ్లీకి హాజరుకాని కేసీఆర్‌పై అనర్హత వేటు వేయాలని, శాసన సభలో అపోజిషన్ లీడర్‌గా తన కర్తవ్యాన్ని నిర్వర్తించని మాజీ సీఎం కేసీఆర్‌కు సభలో సభ్యునిగా కొనసాగే అర్హత లేదని నోటీసులో పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కేసీఆర్ పోరాటం చేయాలని, లేదంటే అసెంబ్లీకి రాని కేసీఆర్‌ను వెంటనే అపోజిషన్ లీడర్‌గా తొలగించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు స్పీకర్ సమన్లు జారీ చేసి వివరణ కోరాలని పేర్కొంటూ అసోసియేషన్ తరపు న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా లీగల్ నోటీసులు పంపించారు.

## బిజెపి అక్రమాలను అడ్డుకునే చర్యలు

### స్పై కెమరాలు పంచామన్న కేజ్రీవాల్

**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ బుధవారం జరగనుండగా, బిజెపి, ఆ పార్టీ 'గూండాల' 'తప్పుడు పనులు, ఎన్నికల అక్రమాల'ను నమోదు చేయడానికి మురికివాడల్లో ప్రజలకు స్పై కెమెరాలు, బాడీ కెమెరాలను తమ పార్టీ పంచిందని ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ సోమవారం

వెల్లడించారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు కేజ్రీవాల్ ఒక వీడియో సందేశం విడుదల చేస్తూ, ఆప్ చరిత్రాత్మక విజయం సాధించబోతున్నదని, బిజెపి తన ఆవిర్భావం తరువాత అత్యంత దారుణ పరాజయం ఎదుర్కొనబోతున్నదని, అందుకే అది 'అక్రమ ఎత్తుగడలకు' పూనుకుంటున్నదని పేర్కొన్నారు. బిజెపి గూండాల దుష్కృత్యాలను ఫోటోలు తీయడానికి గాను మేము మురికివాడల వాసులకు స్పై కెమెరాలు, బాడీ కెమెరాలు పంచాం. మేము పలు శీఘ్ర స్పందన బృందాలు (క్యుఆర్‌టిలు) కూడా ఏర్పాటు చేశాం, చట్టవిరుద్ధ కార్యకలాపాలను అడ్డుకోవడానికి, ఆ దుండగులు అరెస్టయ్యేలా చూడడానికి వారు పావు గంటలోగా అటువంటి ప్రదేశాలకు చేరుకుంటారు' అని ఆప్ చీఫ్ తెలిపారు. 'ఎన్నికల్లో విజయం కోసం బిజెపి తమ గూండాలను, ఢిల్లీ పోలీసులను విస్తృతంగా ఉపయోగించుకుంటుంది. వారు వోటర్లను, ముఖ్యంగా మురికివాడల్లోని వారిని బెదరించే యత్నం చేస్తారు' అని ఆయన ఆరోపించారు. బిజెపి కార్యకర్తలు మురికివాడల వాసులకు రూ. 3000 నుంచి రూ. 5000 వరకు ఇవ్వజూపి, ఎన్నికల రోజు వారిని వోటు చేయనివ్వకుండా నివారించేందుకు నల్ల ఇంకుతో వారి వేళ్లపై ముద్ర వేయజూస్తారని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి ఆరోపించారు.

'వారి డబ్బు తీసుకోండి, కానీ మీ వేలిపై ఇంకు ముద్ర వేయనివ్వకండి' అని ఆయన వోటర్లకు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో బుధవారం (5న) పోలింగ్ జరగనున్నది. ఫలితాలను 8న ప్రకటిస్తారు.

## ఢిల్లీ ఎన్నికల ప్రచారానికి తెర

### 5న ఎన్నికలకు భారీగగా ఏర్పాట్లు

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని దిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర పడింది. సాయంత్రం 5గంటలకు అన్ని రాజకీయ పార్టీల మైకులు మూగబోయాయి. 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుండగా.. 8వ తేదీన వారి భవితవ్యం తేలనుంది. పోలింగ్‌కు ముందు రెండు రోజులు కీలకం కావడంతో అప్రమత్తమైన ఎన్నికల సంఘం ప్రలోభాలను అరికట్టేందుకు నిఘా పెంచింది.

చివరి రోజున రాజకీయ పార్టీలు హోరాహోరీ ప్రచారం నిర్వహించాయి. అధికారం కాపాడుకునేందుకు అధికార ఆమ్‌ఆద్మీ పార్టీ అనేక హామీలతో ప్రజల్లోకి వెళ్లింది. రెండు దశాబ్దాలకు పైగా అధికారానికి దూరమైన భాజపా చివరి రోజు 22 రోడ్ షోలు నిర్వహించింది. ఒక్కసారి అవకాశం ఇవ్వాలంటూ ఓటర్లకు విజ్ఞప్తి చేసింది. 2013కు ముందు పదిహేనేళ్లు పాలించిన కాంగ్రెస్.. మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేసింది. మరోవైపు ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సంఘం ప్రకారం.. దిల్లీలో 1.56కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరికోసం 13,766 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా.. ఇందులో దివ్యాంగుల కోసం 733 కేంద్రాలున్నాయి.

పోలింగ్ కేంద్రాల వద్ద రద్దీని తెలుసుకునేందుకు క్యూ మేనేజిమెంట్ సిస్టమ్ అప్లికేషన్‌ను దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెడుతున్నారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం ముందస్తు పోలింగ్ సదుపాయం కల్పించగా.. ఇప్పటికే 7,980 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ నేపథ్యంలో దేశ రాజధానిలో భారీ సంఖ్యలో కేంద్ర బలగాలను మోహరించారు. 200 కంపెనీలకు పైగా సాయుధ బలగాలు, 15వేల మంది హోంగార్డులు, 35వేల మంది దిల్లీ పోలీసులు ఎన్నికల విధుల్లో ఉండనున్నారు. 3వేల పోలింగ్ బూత్‌లను సున్నితమైనవిగా గుర్తించిన ఎన్నికల అధికారులు.. కొన్ని ప్రాంతాల్లో డ్రోన్లతో పర్యవేక్షించేందుకు సిద్ధమయ్యారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి జనవరి 7 నుంచి ఇప్పటివరకు 1049 కేసులు నమోదయ్యాయి. లక్ష లీటర్ల మద్యాన్ని సీజ్ చేయడంతోపాటు 1353 మందిని అరెస్టు చేశారు. రూ.77కోట్ల విలువైన 196 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

## కుంభమేళా తొక్కిసలాట దుర్ఘటన దురదృష్టకరం

**న్యూఢిల్లీ:** కుంభమేళా తొక్కిసలాట సంఘటన దురదృష్టకరమని, ఆందోళన కలిగించే విషయమని సోమవారం సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఈ సంఘటనకు సంబంధించి ఉత్తరప్రదేశ్ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ దేశ వ్యాప్తంగా వచ్చే భక్తుల భద్రత విషయంలో ఆదేశాలు ఇవ్వాలంటూ దాఖలైన పిల్‌ను తిరస్కరించింది. దీనిపై అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మౌని అమావాస్య సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. సంగం ఘాట్ వద్ద చోటు చేసుకున్న ఈ దుర్ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం బాధ్యత వహించాలంటూ విశాల్ తివారీ అనే న్యాయవాది ఇటీవల సుప్రీం కోర్టులో పిల్ వేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా రాష్ట్రాలకు స్పష్టమైన విధానపరమైన మార్గదర్శకత్వాలు ఇవ్వాలని అందులో కోరారు. భక్తుల భద్రత ప్రమాదంలో పడకుండా నివారించేలా వీఐపీల కదలికలను ఆపాలని పిటిషన్‌లో ప్రస్తావించారు. దీనిపై యూపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈ సంఘటనపై జ్యుడీషియల్ దర్యాప్తు జరుగుతోందని, ఇదే తరహాలో ఓ పిల్ హైకోర్టులో దాఖలైందని సుప్రీంకు తెలియజేశారు. ఇరుపక్షాల వాదనల విన్న అత్యున్నత న్యాయస్థానం తాజా

ఆదేశాలు ఇచ్చింది.

## దేశవ్యాప్తంగా ఒకే టోల్ విధానం

న్యూఢిల్లీ: ఒకే రకమైన టోల్ విధానం అమల్లోకి తసీఉకుని వచ్చే అవకాశం ఉందని

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ రహదారులపై ప్రయాణించే వాహన దారులందరికీ ఒకేరకమైన టోల్ విధానం అమలయ్యేలా 'ఏకరీతి టోల్ విధానం'పై కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఇది చెక్ పెట్టనుందని తెలిపారు. పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. రోడ్లు ఆశించిన స్థాయిలో లేకపోవడం, అధిక టోల్ ఛార్జీలు విధిస్తుండడంపై వాహనదారుల్లో అసంతృప్తి గురించి ప్రస్తావించిన సందర్భంలో ఏకరీతిన టోల్ విధానం గురించి గడ్కరీ మాట్లాడారు. అయితే, దీనికి సంబంధించిన అదనపు వివరాలేవీ పంచుకోలేదు. ప్రస్తుతం మన రోడ్లు అమెరికా రహదారులతో సమానంగా ఉన్నాయని పేర్కొన్నారు. తొలుత గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ ఆధారంగా పనిచేసే టోల్ విధానాన్ని అమలుచేస్తామని చెప్పారు. సోషల్‌మీడియాలో రోడ్లపై వచ్చే ఫిర్యాదులను తీవ్రంగా పరిగణిస్తామని, సంబంధిత కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని గడ్కరీ హెచ్చరించారు. ప్రస్తుతం జాతీయ రహదారులపై 60 శాతం ట్రాఫిక్‌కు కార్లే కారణమని పేర్కొన్నారు. కానీ, వాటిద్వారా వస్తున్న ఆదాయం 20-26 శాతం మాత్రమే ఉంటోందని చెప్పారు. దీనికితోడు గత పదేళ్లలో కొత్తగా టోల్ ఎ÷-లాజాలు పెరగడంతో పాటు, ఛార్జీలు పెరగడం కూడా ప్రజల్లో అసంతృప్తికి కారణమని వివరించారు. 2023-24లో టోల్ రూపంలో రూ.64,809.86 కోట్లు వసూలైందని కేంద్రమంత్రి తెలిపారు. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఈ మొత్తం 35 శాతం మేర పెరిగిందని చెప్పారు. 2020-21లో సగటున రోజుకు 37 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరిగిందని చెప్పారు. ఈ ఏడాది ఈ రికార్డును అధిగమిస్తామని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 7 వేల కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరిగిందని చెప్పారు.

## సీపీఎం ఏపీ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాసరావుకే పగ్గాలు

**నెల్లూరు:** భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్).. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా వి. శ్రీనివాసరావు తిరిగి ఎన్నికయ్యారు .. నెల్లూరులో 27వ ఏపీ రాష్ట్ర మహాసభల్లో నూతన రాష్ట్ర కార్యదర్శిగా వి శ్రీనివాసరావు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. 49 మందితో కూడిన నూతన రాష్ట్ర కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మరోవైపు.. 15 మందితో నూతన కార్యదర్శివర్గాన్ని ఎన్నుకున్నారు.. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా వెంకటేశ్వరరావు, బాబురావు, ప్రభాకర్ రెడ్డి, రమాదేవి, తులసీదాస్, వెంకటేశ్వర్లు, లోకనాథం, సురేంద్ర, సుబ్బరావమ్మ, రాంభూపాల్, ఉమామహేశ్వరరావు, బలరాం, మూలం రమేష్, ఏవీ నాగేశ్వరరావులను ఎంపిక చేశారు.. వీరిలో ఏవీ నాగేశ్వరరావు (ఎన్టీఆర్ జిల్లా), బి. బలరాం (పశ్చిమ గోదావరి జిల్లా)ను కొత్తగా కార్యదర్శి వర్గంలోకి తీసుకున్నారు.. కార్యదర్శి, కార్యదర్శివర్గంతో కలిసి ఉన్న 50 మంది రాష్ట్ర కమిటీ సభ్యుల్లో ఏడుగురు ఆహ్వానితులు, ఐదుగురు ప్రత్యేక ఆహ్వానితులు ఉన్నారు.. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించే పార్టీగా ఉన్న సీపీఎం.. తన ప్రజా సంఘాలతో మరింత ఉధృతంగా ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు సిద్ధమవుతోంది..

## 30 ఏళ్లుగా శాంతియుత ఉద్యమం చేశాం

**హైదరాబాద్:** తమ ఉద్యమంలో గత 30 ఏళ్లలో ఎన్నో ఆందోళనలు, సభలు నిర్వహించామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు చోటివ్వకుండా తమ ఉద్యమం సాగిందన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చెప్పుల తయారీ, డప్పు వాయిద్యం తమకు వారసత్వంగా వచ్చాయన్నారు. తమ మూలాలు కాపాడుకునేందుకు త్వరలో సాంస్కృతిక కార్యక్రమం చేపడతామని చెప్పారు. 'ఎమ్మార్పీఎస్ ఉద్యమం 1994లో మొదలుపెట్టాం. 1996 మార్చిలో మొట్టమొదటి బహిరంగసభ నిర్వహించాం. ఉద్యమ విస్తరణ కోసం మొదటి రెండేళ్లు పనిచేశాం. వర్గీకరణ కోసం హైదరాబాద్‌లో ఎన్నో ఆందోళనలు, సభలు నిర్వహించాం.లక్షలమందిని సమీకరించినా ఎప్పుడూ సమస్య రాలేదు. ఎమ్మార్పీఎస్ ఎప్పుడూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించలేదు. అలా చేస్తే ఇన్నేళ్లు ఉద్యమం నిలబడేది కాదు. అస్తిత్వం కోసమే మా సాంస్కృతిక ప్రదర్శన. దీనికి అనుమతిస్తే శాంతిభద్రతల సమస్య వస్తుందనడం అన్యాయం. ఆరు అంశాలు చూపుతూ అనుమతి నిరాకరిస్తూ నోటీసులు ఇచ్చారు. దానికి వివరణ ఇస్తూ మరో వినతిపత్రం ఇస్తాం. గాంధేయ మార్గంలోనే ప్రయాణం కొనసాగిస్తాం. లక్ష డప్పులు, వేయి గొంతుకల కార్యక్రమానికి సీఎం అనుమతి ఇవ్వాలి. ఫిబ్రవరి 7న కార్యక్రమం అనుమతికి మరోసారి వినతిపత్రం ఇస్తాం. గిన్నిస్ బుక్‌లో చోటు దక్కేలా కార్యక్రమం ఉండబోతోంది.' అని మందకృష్ణ మాదిగ అన్నారు.

## కృత్రిమ మేథలో రాణించేలా ఎఐ వర్సిటీ

**హైదరాబాద్:** తెలంగాణ యువతను 'కృత్రిమ మేధ'లో నిపుణులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఏఐ సిటీలో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. 200 ఎకరాల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏఐ సిటీని నిర్మించ బోతున్నట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఏఐ అంటే తెలంగాణ.. హైదరాబాద్ గుర్తుకు వచ్చేలా దాన్ని తీర్చి దిద్దుతామన్నారు. ఈ వర్సిటీ నిర్వహణలో సంబంధిత పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం చేస్తామన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలు అందిస్తోన్న డిపాజిటరీ ట్రస్ట్, క్లియరింగ్ కార్పొరేషన్(డీటీసీసీ) నూతన కార్యాలయాన్ని శ్రీధర్‌బాబు ప్రారంభించారు. డీటీసీసీ.. భారత్‌లో తన రెండో కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించినందుకు శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ సుమారు 500 మందికి కొత్తగా ఉద్యోగావకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో 2వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని చెప్పారు. వీటిలో అధిక శాతం తెలంగాణ యువతకు ఇవ్వాలని కోరగా అందుకు యాజమాన్యం అంగీకరించినట్లు శ్రీధర్ బాబు తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. 'యువత వినూత్నంగా ఆలోచించాలి. నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి. ఆ దిశగా కృషి చేసే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. హైదరాబాద్ అనగానే అందరికీ కేవలం సాఫ్ట్‌వేర్ కంపెనీలే గుర్తుకొస్తాయి. కానీ.. ఇక్కడ అన్ని రంగాలకు చెందిన కంపెనీలున్నాయి. 100 నుంచి 120 కంపెనీలు హైదరాబాద్ నుంచే ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలందిస్తున్నాయి. అన్ని రకాల పరిశ్రమలను స్థాపించేందుకు అనువైన వాతావరణం తెలంగాణలో ఉంది. పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యమున్న మానవ వనరులను మేం అందిస్తాం. నిశ్చింతగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టొచ్చు' అని శ్రీధర్‌బాబు తెలిపారు.

## కృత్రిమ మేథలో రాణించేలా ఎఐ వర్సిటీ

**హైదరాబాద్:** తెలంగాణ యువతను 'కృత్రిమ మేధ'లో నిపుణులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఏఐ సిటీలో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. 200 ఎకరాల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏఐ సిటీని నిర్మించ బోతున్నట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఏఐ అంటే తెలంగాణ.. హైదరాబాద్ గుర్తుకు వచ్చేలా దాన్ని తీర్చి దిద్దుతామన్నారు. ఈ వర్సిటీ నిర్వహణలో సంబంధిత పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం చేస్తామన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలు అందిస్తోన్న డిపాజిటరీ ట్రస్ట్, క్లియరింగ్ కార్పొరేషన్(డీటీసీసీ) నూతన కార్యాలయాన్ని శ్రీధర్‌బాబు ప్రారంభించారు. డీటీసీసీ.. భారత్‌లో తన రెండో కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించినందుకు శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ సుమారు 500 మందికి కొత్తగా ఉద్యోగావకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో 2వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని చెప్పారు. వీటిలో అధిక శాతం తెలంగాణ యువతకు ఇవ్వాలని కోరగా అందుకు యాజమాన్యం అంగీకరించినట్లు శ్రీధర్ బాబు తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. 'యువత వినూత్నంగా ఆలోచించాలి. నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి. ఆ దిశగా కృషి చేసే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. హైదరాబాద్ అనగానే అందరికీ కేవలం సాఫ్ట్‌వేర్ కంపెనీలే గుర్తుకొస్తాయి. కానీ.. ఇక్కడ అన్ని రంగాలకు చెందిన కంపెనీలున్నాయి. 100 నుంచి 120 కంపెనీలు హైదరాబాద్ నుంచే ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలందిస్తున్నాయి. అన్ని రకాల పరిశ్రమలను స్థాపించేందుకు అనువైన వాతావరణం తెలంగాణలో ఉంది. పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యమున్న మానవ వనరులను మేం అందిస్తాం. నిశ్చింతగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టొచ్చు' అని శ్రీధర్‌బాబు తెలిపారు.

## ఉప ఎన్నికలకు సిద్ధం కండి



**హైదరాబాద్:** బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులు చూస్తుంటే పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పైనా వేటు పడుతుందన్నారు. అలాగే, ఫిరాయింపు దారులను కాంగ్రెస్ పార్టీ కాపాడడం అసాధ్యమన్నారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యే వ్యవహారంలో కేటీఆర్ వేసిన పిటిషన్ విచారణ సోమవారం నాటికి వాయిదా పడింది. గతంలో ఇదే వ్యవహారంపై దాఖలైన పిటిషన్‌లతో కలిపి విచారిస్తామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. ఇక, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కాలయాపన చేస్తున్నారని సుప్రీంకోర్టులో కేటీఆర్ జనవరి 29న రిట్ పిటిషన్ దాఖలు చేశారు. స్పీకర్ వెంటనే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. అలాగే, ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై కూడా విచారణ కొనసాగుతుంది. ఈ క్రమంలో.. ఈ రెండు పిటిషన్లను కలిపి ఈ నెల 10వ తేదీన విచారిస్తామని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో పార్టీ మారిన వారిపై వేటు పడటం ఖాయమని, ఉప ఎన్నికలకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సిద్ధం కావాలని ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ మీద గెలిచిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకటరావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్ , అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, డాక్టర్ సంజయ్ కుమార్‌లు కాంగ్రెస్‌లోకి పార్టీలో చేరారు. వీళ్లపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించారు. ఇదే వ్యవహారంపై గతంలో దాఖలైన పిటిషన్‌కు కేటీఆర్ వేసిన పిటిషన్‌ను ధర్మాసనం జతచేసింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌ను.. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు అనర్హత పిటిషన్‌తో కలిపి విచారిస్తామని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. పాత పిటిషన్‌తో కలిపి కేటీఆర్ పిటిషన్‌పై విచారణ చేస్తామని చెబుతూ తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 10కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండు రోజుల క్రితం సుప్రీంలో విచారణ జరుగగా.. సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ ఆలస్యం చేయడాన్ని తప్పుపట్టింది. ఇంకా ఎంత సమయం కావాలంటూ గత విచారణలో గట్టిగా ప్రశ్నించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు

ముగిసేదాకనా అని ప్రశ్నించింది. స్పీకర్‌కు ఎంత సమయం కావాలో మీరే కనుక్కుని చెప్పాలంటూ న్యాయవాది ముకుల్ రోహత్గీని ఆదేశించింది. ఆపై తదుపరి విచారణను వాయిదా వేసింది.

## బిసి కులగణనపై ప్రభుత్వం కాకి లెక్కలు

కరీంనగర్: బిసి కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు చెప్పిందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. కులగణన నివేదికపై సోమవారం కరీంనగర్ లో ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కులగణనతో కోటి 15 లక్షల ఇళ్లు, జనాభా 3. 70 కోట్లు అని తేల్చిందని , అయితే దీనిపై అనేక అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బిసిలు ఉన్నట్లు తెలుస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 46.2శాతం ఉన్నట్లు తేల్చారని ఆరోపణలు చేశారు. బిసిలు 46 శాతం ఉన్నారని సిఎం రేవంత్ రెడ్డి గుండె మీద చేసుకుని చెప్పాలని డిమాండ్ చేశారు. కరెక్టే అయితే సర్వేలో తానిచ్చిన వివరాలు, తన పేరు ఆధార్ కార్డు కొడితే రావాలని చెప్పారు. సర్వే రిపోర్ట్ ను వెబ్ సైట్లో అందుబాటులో ఉంచాలని కవిత డిమాండ్ చేశారు. కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మిస్ అయిన వారి కోసం మళ్లీ అవకాశం ఇవ్వాలన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల పెంపు కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. శాసనసభలో లఘు చర్చతో లాభం లేదన్నారు. బీసీలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపని ప్రశ్నించారు. జిల్లా పర్యటనలో భాగంగా పెద్దపల్లికి చేరుకున్న ఎమ్మెల్సీ కవితకు పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మేమెంతుంటే.. మాకంత వాటా అంటూ రాహుల్ గాంధీ నినాదం ఇచ్చారని గుర్తుచేశారు. దానిప్రకారం 46.3 శాతం బీసీలు, 10 శాతం బీసీ ముస్లీంలు.. మొత్తం కలిపి 56 శాతం జనాభా ఉందని చెప్పారు. రిజర్వేషన్లను అమలు చేయాలంటూ రాజ్యాంగం పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ.. బీసీల విషయంలో ఎందుకు వెనక్కితగ్గుతున్నారని నిలదీశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 83 లక్షల ఇండ్లు, 3.5 కోట్ల జనాభా ఉన్నట్లు తేలిందని చెప్పారు. 2014లో నాటి సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో 1.03 కోట్ల ఇండ్లు, 3 కోట్ల 68 లక్షల జనాభా అని తేలిందని వెల్లడించారు. అప్పుడు నాలుగేండ్ల వ్యవధిలో చేసిన సర్వేలోనే 20 లక్షల ఇండ్లు, పెరిగాయి. 2014-2024 వరకు పదేండ్లలో ఎన్ని ఇండ్లు, ఎంత జనాభా పెరిగి ఉండాలన్నారు. ఎన్ని కుటుంబాలు పెరగాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కుల గణనతో కోటి 15 లక్షల ఇళ్లు ఉన్నాయని, రాష్ట్ర జనాభా 3 కోట్ల 70 లక్షలు అని చెబుతున్నదని తెలిపారు. 2011 నుంచి 14 వరకు 20 లక్షల ఇండ్లు పెరిగితే.. 2014 నుంచి పదేండ్లలో సుమారు 60 లక్షల కుటుంబాలు పెరగాలన్నారు. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బీసీలు ఉన్నట్లు తెలుస్తుందని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 46.2శాతం ఉన్నట్లు తేల్చడం బాధాకరమని చెప్పారు. ఇది ఎంతవరకు సబబని సీఎం రేవంత్ రెడ్డి గుండెమీద చేసుకుని చెప్పాలన్నారు. ఈ కాకి లెక్కలతో అయినా బీసీల రిజర్వేషన్ల పెంచడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు.

రిజర్వేషన్లను పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇదే తరహా మోసాన్ని బీహార్, కర్ణాటకలో చేసిందని విమర్శించారు. తెలంగాణలో కూడా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సకల జనుల సర్వేకు, ఇప్పటి ఈ సర్వేకు 21 లక్షల బీసీ జనాభా తేడా కనిపిస్తున్నదని చెప్పారు. సకల జనుల సర్వేలో ఓసీల జనాభా చాలా తక్కువ అని తేలిందని, ఇప్పుడు చాలా ఎక్కువగా కనిపిస్తున్నదని వెల్లడించారు. దీని వెనుకున్న మతలబు ఏమిటో ప్రభుత్వం చెప్పాలన్నారు. కేవలం ఓసీల జనాభా పెరిగి బీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభా తగ్గుతుందా అని ప్రశ్నించారు. సకల జనుల సర్వే ద్వారా కేసీఆర్ మొదటి అడుగు వేశారని, ఆ సర్వే డేటా ఆధారంగా కేసీఆర్ అనేక పథకాలు, కార్యక్రమాలు నిర్వహించారని చెప్పారు. తెలంగాణ జాగృతి, బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు చేసిన ఉద్యమాల వల్ల బీసీ జనాభా వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేసిందన్నారు. దీన్ని ప్రజాస్వామిక వాదులంతా స్వాగతించాలని చెప్పారు. తెలంగాణ జాగృతి ఉద్యమాలకు తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. డెడికేటెడ్ కమిషన్ ద్వారానే కులగణన జరగాలని కోరినా ప్రభుత్వం ఎ÷-లానింగ్ శాఖ చేత సర్వే చేయించిందని విమర్శించారు. సర్వే సరిగ్గా జరలేదని ప్రతి ఒక్కరి మనసుల్లో ఉందని చెప్పారు. తమ ఇండ్లకు సర్వే కోసం రాలేదని ప్రతీ గ్రామంలో చాలా మంది అంటున్నారని వెల్లడించారు. సర్వే సరిగ్గా జరగకపోతే డేటా వాస్తవమైనదా కాదా అన్న అనుమానాలు కలుగుతున్నాయని వెల్లడించారు. బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం సర్వే డేటాను సమీక్షకు పెట్టాలని డిమాండ్ చేశారు. 3.5 కోట్ల సర్వే పత్రాలను ప్రజల స్క్రూటినికీ అందుబాటులోకి పెట్టాలని, స్క్రూటినీకి 15 రోజుల సమయం ఇవ్వాలన్నారు. అసెంబ్లీలో దీనిపై కేవలం స్వల్పకాలిక చర్చ పెడుతామని ప్రభుత్వం చెప్పడం బాధాకరమని చెప్పారు. బీసీలంటే అంత చిన్న చూపు ఎందుకని ప్రశ్నించారు. చిన్న చర్చ పెట్టి ఏం లాభం చేస్తారని నిలదీశారు. బీసీ అంశాలు, ఎస్సీ వర్గీకరణ అంశంలో రాజకీయాలు తగదన్నారు.

Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018
ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

# సంపాదకీయం

## యమునా కాలుష్యం నివారణపై కానరాని చిత్తశుద్ధి !

ఢిల్లీ ఎన్నికల పుణ్యమా అని..యమునా కాలుష్యంపై మరోమారు పతాక శీర్షికలో వార్తలు చెలరేగాయి. ఈ విషయంలో ఇంతకాలం అటు ఢిల్లీ ప్రభుత్వం కానీ, ఇటు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కానీ పట్టించు కోవడం లేదు. గంగా కాలుష్యం గురించి పదేళ్లుగా వల్లెవేస్తున్న మోడీ దానిని పునరుజ్జీవింపచేసే ప్రయత్నాలు పెద్దగా చేయడం లేదు. యమునా కాలుష్యానికి కారణం ఈ రెండు ప్రభుత్వాల నిర్లక్ష్యం తప్ప మరోటి కాదు. కాలుష్యాన్ని తొలగించే ప్రయత్నాలు చేస్తామని ఇరు పార్టీలు ఎక్కడా ప్రకటించలేదు. ప్రజలపై చిత్తశుద్ధి లేదనడానికి వీరి ప్రచార తీరే నిదర్శనం. ప్రధానంగా బిజెపి గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉంది. ఆప్ కూడా పదేళ్లుగా ఢిల్లీలో అధికారంలో ఉంది. అయినా ఈ సమస్యను పదేళ్లలో గుర్తించి చర్యలకు ఉపక్రమించలేదు. ఎక్కడా వీరికి చిత్తశుద్ధి కానరాలేదు. నీటి కాలులష్యాన్ని రాజకీయ కోణంలో చూపించి, లబ్ధి పొందాలన్న దుగ్ధ రెండు పార్టీలది. వీరికి చిత్తశుద్ధి లేదని చెప్పడానికి ఇంతకన్నా పెద్ద ఉదాహరణ అక్కర్లేదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనున్నాయి. ఈ క్రమంలో బిజెపిని దెబ్బతీసే ప్రయత్నంలో భాగంగా యమునా కాలుష్యంపై దుమారం రేపారు. అయితే దీనిపై చర్యలు తీసుకోవాల్సిన బిజెపి సహజంగానే ఎదురుదాడికి దిగింది. కేజ్రీవాల్ తీరును తప్పు పట్టింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పాగా వేసే ప్రయత్నంలో ఉన్న బిజెపి ఆప్ ను దెబ్బతీసేందుకు చేయని ప్రయత్నం లేదు. ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టి పార్టీ మారేలా చేస్తున్నారు. అలాగే యమున విషయంలో కూడా సానుకూలంగా స్పందించి కాలుష్యరహిత యమునను చేద్దామన్న సంకల్పం ప్రకటించలేదు. ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి ఆమ్ఆద్మీ పార్టీ, బిజెపి, కాంగ్రెస్ పోటీపడుతున్నాయి. ముఖ్యంగా ఆమ్ఆద్మీ పార్టీకి ఈసారి గెలిచే అవకాశం లేకుండా బిజెపి సర్వశక్తులూ ఒడ్డుతోంది.ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, జెపి నడ్డాలు ప్రచారంలో దూకుడు పెంచారు. కేజ్రీవాల్పై విమర్శలు గుప్పించడంలో భాగంగా యమునా కాలుష్యంపై ఎదురుదాడికి తెగించారు. అలాగే కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈసారి తమదే విజయమని ఢంకా బజాయిస్తున్నారు. మరోవైపు కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డా, యపి సిఎం యోగి ఆదిత్యానాథ్ తదితరులు ప్రచారం ముమ్మరంగా సాగిస్తున్నారు.ఈ తరుణంలో యమునా నదిపై రగడ ఆమ్ఆద్మీ, బిజెపి పార్టీల మధ్య వ్యవహారం రచ్చగా మారింది. యమునానది కాలుష్యం కావడానికి హర్యానా ప్రభుత్వమే కారణమని కేజ్రీవాల్ ఆరోపించడం రాజకీయ దుమారం రేపింది. యమునను విషతుల్యం చేశారని ఆరోపించారు. తాను బతికి ఉన్నంతవరకు యమునా నది నీటిని ఢిల్లీ ప్రజలు తాగకుండా చేస్తానని కూడా కేజ్రీవాల్ ప్రకటించారు. ప్రధాని తాగే నీటిలో ఎవరైనా విషం కలుపుతారా అంటూ కేజ్రీవాల్ తీరుపై ప్రధాని మోడీ మండిపడ్డారు. మొత్తంగా ఇదో ఎన్నికల ప్రచారాశంగా మారింది. అంతేగానీ యమునా కాలుష్య నివారణకు సవాళ్లుగా మారివుంటే బాగుండేది. కానీ అలా చేసే దమ్ము,ధైర్యం వీరికి లేదు. అయితే యమున కాలుష్యంపై వచ్చి లేదా చేసిన ఆరోపణలపై మాత్రం హర్యానా ప్రభుత్వంతోపాటు కేంద్రఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఇది రెండు వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడమవుతుందని, ఢిల్లీ జల్‌బోర్డు ఉద్యోగులు విషాన్ని ఎలా గుర్తిస్తున్నారో చెప్పాలని ఎన్నికల కమిషనర్ కోరారు. ఈ మేరకు కేజ్రీవాల్‌కు నోటీసులు పంపారు. యమునా నదిలో అమోనియా కలియడంవల్ల విషపూరితం కాకుండా నివారించ వలసిన బాధ్యత ఢిల్లీ ఆప్ ప్రభుత్వానిదేనని ఎన్నికల కమిషనర్ గుర్తుచేశారు. మరోవైపు హర్యానా సిఎం నయాబ్‌సింగ్ సైనీ యమునా నదిని తాగడం వైరల్ అయింది. ఆయన నీటిని తాగినట్టు నటించారే తప్ప అసలు తాగలేదని, నోట్లోని నీటిని వెంటనే ఉమ్మేశారని కేజ్రీవాల్ ఆరోపించారు. హర్యానా సిఎం నయాబ్
సింగ్ సైనీ యమునా నీటిని తాగి ఊసేసిన వీడియో క్లిప్‌ను కేజ్రీవాల్ పోస్టు చేశారు. అమోనియా కాలుష్యం కారణంగా యమునా నీరు ఢిల్లీ ప్రజలకు ప్రాణాంతకంగా మారిందన్న తనపై కేసు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని కేజ్రీవాల్ ధ్వజమెత్తారు. మొత్తంగా యమునానది కాలుష్య కాసారాంగా మారిందన్నది నిజం. అది తాగడానికి పనికి రానంతంగా తయారయ్యిందన్నది కూడా నిజం, ఈ విషయంలో ఇరు ప్రభుత్వాలు చేతగానితనాన్ని బయటపెట్టుకున్నాయి. ఏ పార్టీ అయినా, ప్రభుత్వమైనా, ప్రజల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేయాలి. సమస్య ఉత్పన్నం అయితే స్పందించి, పరిష్కార మార్గం చూపాలి. కానీ అలా జరగడం లేదన్నదే బాధ. తాగునీటి సమస్యను పరస్పరం భూతద్దంలో చూపించి ఓట్లవేట సాగించడం దుష్టరాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. ఇప్పుడు ఢిల్లీలో జరుగుతున్న యమునా నది రగడ కూడా అంతే. ఎన్నికలు వచ్చేవరకు యమునా నది సమస్య ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికి పట్టలేదు. సమస్య ఉందని తెలిసి కూడా పట్టించుకోలేదు. వాస్తవానికి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే కేజ్రీవాల్ యమునా నదిని ప్రక్షాళనం చేస్తామని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఆ తరువాత ఈ సమస్యను విస్మరించారు. ఢిల్లీ ఒక్కటే కాదు...ప్రధాన నదులు కాలుష్యకాసారాలుగా మారాయి. అయినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఈ సమస్యలపై చిత్తశుద్ధి లేని ఈ పార్టీలకు గట్టిగా బద్ది చెప్పాల్సి ఉంది. నదుల కాలుష్యానికి తీసుకుంటున్నచర్యలను కేంద్రం వివరించాలి. ఏ మేరకు ఎలాంటి ప్రయత్నాలు చేశారో చెప్పాలి. ఎంతకాలంలో నదుల కాలుష్యాన్ని అరికట్టగలరో ప్రజలకు హామీ ఇవ్వాలి. అప్పుడే ప్రజలు నమ్మతారు.

## మిరప రైతుల దుర్భర పరిస్థితి తక్షణమే ప్రభుత్వం స్పందించాలి.

"గడ్డం నారాయణ రెడ్డి" వైయస్ఆర్ నాయకులు

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు.




ఎమ్మిగనూరు ఫిబ్రవరి 3 సోమవారం పట్టణంలోని వైయస్ఆర్ సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయులకు సమావేశంలో వైయస్ఆర్ సిపి నాయకులు గడ్డం నారాయణ రెడ్డి గారు మాటాడుతూ ఈ సంవత్సరం మిరప రైతులు తీవ్రంగా ఎర్ర తెగులు, గులాబీ పురుగు వంటి తెగుళ్ల వల్ల పంటలో సగం నష్టపోయారు. అంతేకాదు, మార్కెట్లో ధరలు గతేడాది తో పోల్చితే 50% నుండి 80% వరకు పడిపోయాయి. రైతులకు పెట్టుబడులు పెరిగి, దిగుబడి తగ్గి, ధరలు పడిపోవడంతో వారు ఆర్థికంగా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు.డీలక్స్ వెరైటీ గత ఏడాది ?18,000–?22,000 అయితే, ఈ సంవత్సరం కేవలం ?9,000–?10,000 మాత్రమే ఉంది.సూపర్ టెన్ (గుంటూరు) వెరైటీ గతేడాది ?22,000 అయితే, ఈ సంవత్సరం ?8,000 మాత్రమే ఉంది. 2043 వెరైటీ గతేడాది ?17,000–?18,000 అయితే, ఈసారి ?8,000–?9,000 మాత్రమే ఉంది.బ్యాడిగ వెరైటీ గతేడాది ?52,000–?60,000 అయితే, ఈ సంవత్సరం కేవలం ?14,000–?15,000 మాత్రమే ఉంది. డబ్బా బ్యాడిగ వెరైటీ గతేడాది ?52,000–?60,000 అయితే, ఈసారి కేవలం ?14,000 మాత్రమే ఉంది. దీంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. తెగుళ్ల వల్ల పంట దిగుబడి తగ్గింది. డీలక్స్ వెరైటీ 35-40 క్వింటాళ్లు దిగుబడి రావాల్సి ఉండగా, ఈసారి కేవలం 15 క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. సూపర్ టెన్ 20 క్వింటాళ్లు రావాల్సి ఉండగా, కేవలం 8 క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. 2043 వెరైటీ 35 క్వింటాళ్లు రావాల్సి ఉండగా, దిగుబడి మరింత తగ్గిపోయింది. బ్యాడిగ %ы% డబ్బా బ్యాడిగ 15 క్వింటాళ్లు రావాల్సి ఉండగా, కేవలం 6-7 క్వింటాళ్లు మాత్రమే వచ్చాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. తెగుళ్ల కారణంగా నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలి. అధికారుల ద్వారా సర్వే చేయించి, ఎకరానికి ?2–?3 లక్షల మేర నష్టపరిహారం రైతుల ఖాతాల్లో జమ చేయాలి.గుంటూరు మార్కెట్‌లో ధరలు భారీగా పడిపోవడం వలన రైతులు మార్కెట్ యార్డు కు అమ్ముకోవడానికి తెచ్చుకున్న పంట మొత్తం అమ్మిన లారీ బాడుగకు కూడా సరిపోని పరిస్థితులు ఏర్పడ్డాయి తక్షణమే ప్రభుత్వం సహాయం చేయాలి. లేకపోతే, రైతులు ఆర్థికంగా పూర్తిగా క్షీణించి అప్పుల ఊబిలో మునిగిపోతారు. ప్రభుత్వం స్పందించకపోతే,వైయస్ఆర్ సిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుకమ్మ గారి నాయకత్వంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం. తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను, ప్రభుత్వాన్ని కోరుతున్నాం.గడ్డం నారాయణ రెడ్డివైయస్ఆర్ సిపి నాయకులువైయస్ఆర్ సిపి కార్యాలయంశిల్పా ఎస్టేట్ఎమ్మిగనూరు

## మద్యం షాపులకు దరఖాస్తులు స్వీకరణ

వృతియా రెస్ట్ నాటుసారా స్వాధీనం

వ్యక్తి అరెస్ట్, కేసు నమోదు

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ ఫిబ్రవరి 3 :



కల్లుగీత కార్మికుల నుంచి 3 మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు తెలిపారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నంద్యాల జిల్లాలోని కల్లుగీత కార్మికులకు ఉపకులాల జనాభా ప్రాతిపదికన మద్యం దుకాణాలను కలెక్టర్ కేటాయించారని చెప్పారు. నందికొట్కూరు మున్సిపాలిటీ జూపాడుబంగ్లా లకు ఈడుగా కులస్తులకు రెండు మద్యం షాపులు కేటాయించడం జరిగిందని పగిడ్యాల మండలం మనకు గౌడ కులస్తులకు కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు ఈ దుకాణాలకు ఫిబ్రవరి ఐదో తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు సమీపంలోని ఎక్సైజ్ స్టేషన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. ఏడో తేదీన ఉదయం 10 గంటలకు నంద్యాలలోని కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ ద్వారా పారదర్శంగా దుకాణాలు కేటాయిస్తారని చెప్పారు.ఒక వ్యక్తి ఎన్ని దుకాణాలకైె దరఖాస్తు చేసుకోవచ్చుని.. అయితే ఒకే దుకాణం కేటాయిస్తారని స్పష్టం చేశారు. దరఖాస్తు రుసుం రూ.2 లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నందికొట్కూరులో ఈడిగ గౌండ్ల, గౌడ్ ఉపకులాలకు ఒక్కో దుకాణాన్ని కేటాయించారని గుర్తుచేశారు.ఏకులానికి చెందినవారు ఆకులానికి చెందిన దుకాణానికే దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. దరఖాస్తు చేయడానికి కులం ధ్రువీకరణ పత్రంతోపాటు ఇటీవల తీసిన రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు, ఓటరు ఐడీ కార్డు / డ్రైవింగ్ లైసెన్సు /పాస్‌పోర్టు/బ్యాంక్ పాస్‌బుక్కు/ ఆధార్ కార్డు ఏదైనా గుర్తింపు కార్డు సమర్పించాలని చెప్పారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మికులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా నందికొట్కూరు పట్టణంలోని ఎరుకలి పేట లో అక్రమంగా నాటు సారాయి అమ్ముతున్న మహిళను వద్దనుండి 10 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్.ఐ జఫ్రుల్లా హెడ్ కానిస్టేబుళ్లు శంకర్ నాయక్ పద్మనాభం కానిస్టేబుళ్లు శివన్న సుధీర్ కుమార్ మధుప్రసాద్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు..

## శిథిలావస్థకు చేరి న పాఠశాల గదులను పరిశీలించిన ప్రాజెక్ట్ కోఆర్డినేటర్... ప్రేమంత్ కుమార్

ఇద్దరు ఉపాధ్యాయులకు షోకాస్ నోటీస్ జారీ .

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 3



నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంతో పాటు మండలంలోని కోట కొనేటమ్మపల్లి గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో శిధిలావస్థకు
చేరిన తరగతి గదులను జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ ప్రేమ మంత్ కు మార్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవిత సెంటర్ ను ఆయన ఆకస్మిక తనిఖీ అందులో పనిచేస్తున్న ఇద్దరు ఎవరి పర్మిషన్ తీసుకోకుండా డ్యూటీ టైం లో వెళ్లిపోవడం పోయిన ఉపాధ్యాయులు విజయ కుమారి , రవిబాబు ల కు ఆయన షోకాజ్ నోటిస్ ఇచ్చినట్లు ఎంఈఓ పి సుభాన్ తెలిపారు. అనంతరం పట్టణంలోని ఉర్దూ ఉన్నత బాలికల జిల్లా పరిషత్ పాఠశాలను, జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలను, విద్యానగర్ లో ఉన్నటువంటి ప్రాథమిక ఉర్దూ
పాఠశాలను ఆయన సందర్శించారు. శిధిలావస్థకు చేరుకొని గదులను ఆయన పరిశీలించారు. అలాగే నందికొట్కూరు మండలంలోని కోనేటమ్మ పల్లి గ్రామంలోని శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను ఆయన పరిశీలించారు. ప్రాజెక్టు కోఆర్డినేటర్ వెంట మండల విద్యాధికారి పి సుభాన్ ,అకాడమిక్ మానిటరింగ్ అధికారి లలిత కుమారి, ఉర్దూ పాఠశాలల అకాడమీ మానిటరింగ్ అధికారి యూనిస్ భాష పాల్గొన్నారు.

## వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి: ఎస్ఐ

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 3 :



వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని నందికొట్కూరు అర్బన్ ఎస్ఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. ఆయన తన సిబ్బందితో కలిసి ఆత్మకూరు రోడ్డు లోని జమ్మి చెట్టు సమీపంలో వాహనల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించక పోయినా, వాహన అనుమతి పత్రాలు లైసెన్స్ లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై చంద్రశేఖర్ హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనను అధిక్రమించి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేయడంతో పాటు.. లైసెన్స్ ను రద్దు చేస్తామన్నారు.ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి



పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తాసిల్దార్ మారుతి,ఎంపీడీవో ఫజల్ రహమాన్, అన్నారు.సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులు ప్రజలనుంచి వినతి పత్రాలను అధికారులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్,ఏవో కిరణ్ కుమార్ ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## కూటమి ప్రభుత్వం హామీ ప్రకారంగా పట్టణంలో 2 సెంట్లు,గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు పేదలకు ఇచ్చే ఇంటి స్థలాలు తేదీని ప్రకటించాలని కోరుతూ గుంటూరు

జిల్లా ఉత్తేజిత ప్రతినిది

. ఎమ్మిగనూరు ఫిబ్రవరి 3 సోమవారం పట్టణంలో AP మహిళా సమాఖ్య (NFIW) మరియు CPI ఆధ్వర్యంలో సోమవారం రోజున మున్సిపల్ కార్యాలయం నుండి తాహశీల్దార్ కార్యాలయం వరకు మహిళలతో భారీ ర్యాలీ,అనంతరం ధర్నా, MRO గారికి వినతి:NFIW,CPI*


## మంచినీటి పేరుతో కాలుష్యనీటి సరఫరా

**న్యూఢిల్లీ:** దేశం మొత్తం మీద పైపుల ద్వారా వచ్చే నీళ్లు ఎందుకు తాగడానికి పనికి రావడం లేదు. కాఉలుష్యం వల్ల అడపాదడపా అనేక ఘటనలు చోటుచేసుకుంటున్నారు. మంచినీటి కాలుష్యం వల్ల ప్రజల ప్రాణాల మీదకు వస్తున్నాయి. అయినా తాత్కాలిక చర్యలే తప్ప శాశ్వత చర్యలకు కేంద్ర, రాష్ట్రాలు ఉపక్రమించడం లేదు. ఇది అన్ని రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్య. ఎన్ఎస్ఎస్ఓ డేటా ప్రకారం దేశంలో దాదాపు 95 శాతం కుటుంబాలు తాగునీటి సరఫరాకు అనుసంధానంగా ఉంటున్నాయి. పైపుల నీళ్లు, గొట్టపుబావులు, రక్షితబావులు, ప్యాకేజీ నీళ్లు, ఈ విధంగా అందుతున్నాయి. అయితే ఈ విధంగా సరఫరా అవుతున్న నీళ్లన్నీ సురక్షితం అని ఎవరూ నమ్మకంగా చెప్పలేకపోతున్నారు. ప్యాకేజీ డ్రింకింగ్ వాటర్ సైతం సురక్షితంకాదని పరిశోధనలుచెబుతున్నాయి. ప్రపంచస్థాయి నీటి నాణ్యత సూచికలో మొత్తం 122 దేశాల్లో భారత్ 120వ స్థానంలో ఉందని నీతిఆయోగ్ 2018 లో వెలువరించిన తన 'కాంపోజిట్ వాటర్ మేనేజిమెంట్ ఇండెక్స్' లో వెల్లడించింది. దాదాపు 70శాతం నీళ్లు కాలుష్యపూరితంగా ప్రకటించింది. ప్రతి రోజూ నదులు, ఇతర నీటి వనరుల్లో 40 మిలియన్ లీటర్ల వ్యర్థ జలాలు కలుస్తున్నాయని అంచనా. చాలా స్వల్పస్థాయిలోనే నీటి ప్రక్షాళన జరుగుతోంది. ఆ నీరు కూడా పైపుల ద్వారా ప్రవహించి చివరకు కలుషితమవుతున్నాయి. దీనికి కారణం పాతపైపులు, మురికినీరు పారే సూయెజ్ లైన్ల అనుసరించి ఈ పైపు నీళ్లు పారుతుండడం కలుషితం కావడానికి దారితీస్తున్నాయి. ప్రతిరోజూ కొన్ని గంటల వరకే పైపుల ద్వారా నీరు సరఫరా అవుతుండగా, పైపులు లీకై చాలావరకు నీళ్లుమట్టిలో కలిసిపోతుండటం పరిపాటిగా
జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా 1.7 బిలియన్ మంది మలమూత్రాలమయమైన నీటినే తాగునీటిగా వినియోగిస్తున్నారని 2022 లో ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. నీటిసరఫరా చెప్పుకోతగినంతగా మెరుగుపడినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా సరఫరాలో లోటు కనిపిస్తోంది. హర్ ఘర్ జల్ అన్న నినాదం మేరకు కూడా ఇంటింటికీ మంచినీటి సరఫరా పూర్తిస్థాయిలో అందడం లేదు.
ఈ నేపథ్యంలో ఆయా ప్రభుత్వాలు,పార్టీలు మంచినీటి సమస్యను తమ రాజకీయ ప్రయోజనాలకోసం వాడుకుంటున్నాయి. మిషన్ భగీరథ ఓ పెద్ద మోసం అని కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ తీరుపై విమర్శలు గుప్పించింది. బిఆర్ఎస్ కూడా మిషన్ భగీరథతో సురక్షిత నీటిని తెలంగాణ వ్యాప్తంగా ఇచ్చామని బుకాయించింది. 2019లో ముంబైలో పైపుల ద్వారా సరఫరా అయ్యే నీళ్లు నూటికి నూరుపాళ్లు సురక్షితమని పాలకవర్గాలు ప్రకటించాయి. కానీ అంతకుముందు వానాకాలం వచ్చేసరికి ముంబై నగరమంతా నీటి సంబంధిత వ్యాధులతో జనం అల్లాడిపోయారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ గత అసెంబ్లీ ఎన్నికల ముందు మంచినీటి సమస్యను పరిష్కరించడమే తమ ప్రాధాన్యంగా ఓటర్లకు హామీఇచ్చారు. తాగునీటి సరఫరా తలసరి వాటా 9 లక్షల లీటర్ల నుంచి 10 లక్షల లీటర్ల వరకు పెంచుతామని హామీ ఇచ్చారు. వాడుక నీటిని రీసైకిల్ చేసి మళ్లీ వినియోగించేలా చేస్తామన్నారు. కానీ చెన్నై సబర్బన్ ప్రాంతం పల్లవరంలో తుపాన్ ప్రభావంతో భారీవర్షాలు కురిసి అక్కడి మంచినీటి వ్యవస్థ దెబ్బతింది. పైపుల ద్వారా వచ్చే కలుషిత నీరు తాగి ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరో 34 మంది ఆస్పత్రి పాలయ్యారు.

# గోవిందునికి అరుదైన విరాళం

తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, ఫిబ్రవరి 03.

ఏడుకొండల్లో కొలువైన వెంకన్నకు ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఉన్నారు. వారు టీటీడీకి చెందిన వివిధ ట్రస్టులు, పథకాలకు విరాళాలు ఇస్తారు. అలాగే పేదల కోసం టీటీడీ నిర్వహించే దాతృత్వ కార్యకలాపాలల్లోనూ భాగస్వాములుగా ఉంటారు. అయితే సోమవారం శ్రీవారికి అందిన విరాళం చాలా అరుదైనదిగా నిలిచిపోయింది. భారత్ సహా పలు దేశాల్లో విపత్తు అధికారిగా సేవలు అందించిన ఓ మహిళ, తన జీవితంలో ఆదా చేసిన ప్రతి పైసాను వెంకన్నకు కానుకగా సమర్పించారు. టీటీడీ విద్యా సంస్థల్లో చదువుతున్న అనాథ, పేద పిల్లల సంక్షేమం కోసం ఈ విరాళాన్ని వినియోగించనున్నారు.రేణిగుంటకు చెందిన శ్రీమతి సి.మోహన భారతదేశంతో పాటు కాసావో, అల్బేనియా, యెమెన్, సౌదీ అరేబియాలలో అభివృద్ధి – విపత్తు




నిర్వహణ రంగాలలో వివిధ హోదాల్లో పనిచేశారు. ఉద్యోగరీత్యా ఆమె ఎక్కడ పనిచేస్తున్నా, గోవిందుని నామస్మరణను మాత్రం మర్చిపోలేదు. అంతేకాదు, తన వృత్తిజీవితంలో ఆదా చేసిన ప్రతి రూపాయిని శ్రీవారికి కానుకగా ఇవ్వాలని నిర్ణయించారు. ఆ విధంగా ఆదా చేసిన రూ.50 లక్షలను టీటీడీకి చెందిన శ్రీ

**వెంకన్నకు కానుకగా ఆదా చేసిన ప్రతి పైసా**

**ఎస్వీ సర్వ శ్రేయాస్ ట్రస్ట్‌కు రూ.50 లక్షలు విరాళం**

**దాత శ్రీమతి మోహనను అభినందించిన టీటీడీ అదనపు ఈవో**

వెంకటేశ్వర సర్వ శ్రేయాస్(ఎస్వీ బాలమందిర్) ట్రస్ట్‌కు ఇచ్చారు. ఆ మొత్తాన్ని డీడీ రూపంలో తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో శ్రీ సిహెచ్.వెంకయ్య చౌదరికి అప్పగించారు. ఆమె దాతృత్వాన్ని వెంకయ్య చౌదరి కొనియాడారు. మూడున్నర దశాబ్దాలకుపైగా తన వృత్తి జీవితంలో సంపాదించిన ధనాన్ని, గోవిందుడి కృపతో అనాథలు, పేదలకు ఉపయోగపడాలనే ఆమె నిర్ణయం ప్రశంసనీయమని అన్నారు. సునామీ విధ్వంసం సమయంలో శ్రీమతి మోహన ధైర్యసాహసాలతో తన సేవలు అందించారు. 1982–94 మధ్య పలు దేశాలలో అనేక భూకంపాలు, తుఫానులు కలిగించిన కష్టాల్లో కూడా ఐక్యరాజ్యసమితి, అమెరికా, బ్రిటిష్ ఛారిటీలతో కలిసి పనిచేసి ప్రజలకు తన వంతు సాయం అందించారు. ఇప్పుడు కూడా శ్రీవారి ద్వారా పేద ప్రజలకు తన సంపాదన ఉపయోగపడాలని భావించి, అరుదైన విరాళాన్ని అందించారు.

## నడక దారిలో టీటీడీ ఈవో ఆకస్మిక తనిఖీలు

**అలిపిరి నడక మార్గంలోని మోకాలి మిట్ట వద్ద సోమవారం టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.**

తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, ఫిబ్రవరి 03.



నడక మార్గంలోని మరుగుదొడ్లను పరిశీలించి అక్కడున్న సిబ్బందిని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అంబులెన్స్ సర్వీసును పరిశీలించి ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. తిరుమలకు వస్తున్న భక్తులతో మాట్లాడి నడక దారిలో టీటీడీ ఏర్పాటు చేసిన సౌకర్యాల గురించి అభిప్రాయాలు సేకరించారు. అనంతరం తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో ఈవో తనిఖీలు నిర్వహించారు. అక్కడ భక్తులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా అన్న ప్రసాదంపై భక్తుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించారు.

## భక్తిశ్రద్ధలతో సరస్వతి మాతకు పూజలు

బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి



బేతంచర్ల పట్టణంలోని మాఘ మాసం వసంత పంచమి సందర్భ ంగా పట్టణంలోని సోమవారం బాగ్యోదయ హైస్కూల్ లో,బాసర క్షేత్రం నుంచి తెప్పించిన సరస్వతి దేవి విగ్రహానికి చైర్మన్ కానాల నాగలక్ష్మి దేవి,న్యాయవాది నంది పల్లె నారాయణ,లు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు అనంతరం చిన్నారుల తల్లిదం డ్రులు సామూహిక అక్షరాభ్యాసం చేశారు. వసంత పంచమి విశిష్టతను వివరించారు. అలాగే స్థానిక పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ ఉన్నంత పాఠశాలలో కొలువైన సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు హోమము నిర్వహించి చిన్నారులతో తల్లిదండ్రులు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ :డా.ఎస్.వెంకటేశ్వర్

**ఫిబ్రవరి 10న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని (NDD) విజయవంతం చేయండి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్**

తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఫిబ్రవరి 3 :




ఈ నెల ఫిబ్రవరి 10న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని (NDD) విజయవంతం చేయాలని, పిల్లలలో రక్తహీనత తగ్గించి, విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచి, వారి విద్యా పనితీరును మెరుగుపరచడం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్ నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది జాతీయ నులిపురుగుల దినోత్సవం (NDD) ఫిబ్రవరి 10, 2025న నిర్వహించ నున్నారని, ఫిబ్రవరి 17న మాప్–అప్ డే నిర్వహణ ఉంటుందని, ఈ కార్యక్ర మంలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అల్బెండజోల్ 400%ఎస్త్ర% టాబ్లెట్ అందిం చనున్నామని తెలిపారు. నులిపురుగుల నివారణ ద్వారా రక్తహీనత తగ్గించి, విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచి, వారి విద్యా పనితీరును మెరుగుపరచడం ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. స్కూల్స్, అంగన్వాడీలు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో 100% నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి విద్య, ఐసిడిఎస్, మున్సిపల్, పంచాయతీ రాజ్, ఆరోగ్య శాఖల అధికారులు, మెడికల్ ఆఫీసర్లు, ఆశా, అన్మలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు పూర్తిస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (DMHO) డా. బాలకృష్ణ నాయక్, DSO డా. హారిత, పీ ఓ –ఆర్బిఎస్కే డా. పద్మావతి, మెడికల్ ఆఫీసర్ డా. అభిజ్ఞ, డీఈఐసీ మేనేజర్ డా. గుణశేఖర్, ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారి, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# నందవరం ఎంఈఓ -1 ను విధులనుండి తొలగించాలి

**రహదారి పై ఎంఈఓ చిత్రపటాలని దహనం చేసిన ఆర్ పి ఎస్ ఎఫ్, ఆర్ యూ ఎస్ ఎఫ్ సంఘం నాయకులు**

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి



నందవరం ఫిబ్రవరి 3 సోమవారం ప్రవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న ఏం ఈ ఓ -1 సుదర్శన్ రెడ్డిని విధుల నుండి తొలగించాలని ఆర్ యూ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రఘునాథ్, ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిది లు ఆధ్వర్యంలో ఏం ఈ ఓ చిత్రపట్టాల్ని దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందవరం మండలంలో ప్రవేట్ పాఠశాలలకు సరైన అనుమతులు లేకపోయినా పాఠశాల యాజమాన్యాల దగ్గర ముడుపులు తీసుకుని వారికి అనుమతులు ఇవ్వడం జరిగింది ముఖ్యంగా రెయిన్బో పాఠశాలలో విద్యార్థుల దగ్గర వాహనాల ఖర్చులకోసం ఫీజులు నిలువ దోపిడీ చేస్తూ సరైన కండిషన్ లేనటువంటి బస్సులు,వ్యాన్లు ఆటోలను ఉపయోగిస్తున్న అదేవిధంగా విద్యార్థులను పరిమితికి మించి వాహనాల్లో ఎక్కిస్తున్న పట్టించుకోకపోవడం అంటే వారి దగ్గర ముడుపులు పుచ్చుకుంటున్నారని అర్థమవుతుంది ఈ విషయం పై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన విద్యాధికారులు పట్టించుకోకపోవడం అంటే ఆశ్చర్యకరమని ఈ పాఠశాల కాక నందవరం మండలంలో చాలా ప్రైవేట్ పాఠశాలలుచాలా అనుమతులు లేకపోయినా ఎంఈఓ 1 తన ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తూ హాని తలపెట్టడం జరుగుతుంది కావున పై విద్యాధికారులు దీనిపైన స్పందించి ఆయనను విధుల నుండి తొలగించాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో సతీష్, జీవన్, ప్రమోద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## దేవనకొండ మండలం తర్నకల్ గ్రామంలో పేదలు దిక్కులేని వారికి నిత్యవసర సరుకులు అందజేత

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది






. ఎమ్మిగనూరు జనవరి 3 సోమవారం పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు నిర్వహించిన మనం సామాజిక సేవలో కార్యక్రమం దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామంలో ఉప్పర లక్ష్మన్న ఉప్పర శివశంకర్ ఆధ్వర్యంలోమల్లెల గ్రూప్ అధినేత డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు డాక్టర్ కామెళే గణేష్ పౌర హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ యు రాము వ్యవస్థాపక అధ్యక్షులు సింగనేటి ప్రతిభ భారతి నరసన్న లు మహనీయులు గౌతమ బుద్ధుడు బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళు లర్పించారువారు మాట్లాడుతూ పేదలు అనాథలు దిక్కులేని వారికి సేవ చేస్తూ చేయుతనదించినప్పుడే మహనీయులవుతారని అందుకే వారిని నిత్యం స్మరించుకుంటున్నామని తెలిపారు ఎమ్మిగనూరులో ఉన్న పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సోసైటీ ఆశ్రమం ద్వారా సింగనేడు నరసన్న ప్రతిభ భారతి చేస్తున్న సేవలను బట్టి అభినంది స్తూన్నామని వారిని ఆదర్శంగా తీసుకొని ఉప్పర లక్ష్మన్న శివశంకర్ వారు కూడా తెర్నేకల్ గ్రామ ప్రజలు అందిస్తున్న సహాయ సహకారాలను బట్టి గ్రామంలో వీరిని సన్మానించాలని డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు కామళే గణేష్ యు రాము సింగనేడు నరసన్న ప్రతిభ భారతి అంబేద్కర్ చిత్రపటాన్ని అందించి శాలువతో ఉప్పర లక్ష్మన్నను సన్మానించారు పేదలు అనాథలకు నిత్యవసర సరుకులు బియ్యము బ్యాళ్లు కారము మొదలగునవి అందజేశారుఈకార్యక్రమంలో ఉప్పర చిన్న పెద్దయ్య కుమ్మరి హరి ఆదోని బోడెన్న కురువ సూరి మచ్చ వీరేంద్ర చాకలి మద్దిలేటిగ్రామ పెద్దలు గుర్రాల రాజు హరి స్వామి తదితరులు పాల్గొన్నారు

# వడ్డేపేట కాలనీలో సమాచారం చట్టంపై అవగాహన సదస్సు



**కమిషనర్ ఎస్ బేబీ**

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 3 :



ప్రతి పౌరులు ఈ చట్టం ద్వారా తమకు కావాల్సిన సమాచారాన్ని సంబంధిత ప్రభుత్వ కార్యాలయం నుండి 30 రోజులలో తీసుకోవచ్చని నందికొట్కూర్ మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ అన్నారు. సోమవారం నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని మూడవ సచివాలయం వడ్డేపేట కాలనీలో సమాచారకు చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాలలో పారదర్శకత జవాబు దారితనమే ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. పేద ప్రజలకు సమాచార హక్కు చట్టం 2005 అనేది ఒక వజ్రాయుధం లాంటిదని అన్నారు. ప్రతి పౌరులు ఈ చట్టం ద్వారా తమకు కావాల్సిన సమాచారాన్ని సంబంధిత ప్రభుత్వ కార్యాలయం నుండి 30 రోజులలో తీసుకోవచ్చని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ యొక్క సమాచార హక్కు చట్టం పైన అవగాహన కలిగి ఉండాలని తమ సమాచారాన్ని సులభముగా పొందవచ్చునని అన్నారు ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి రంగస్వామి ఆర్ఓ మధుసూదన్ రావు సీనియర్ అసిస్టెంట్ విష్ణువర్ధన్ రెడ్డి వార్డు సచివాలయం సిబ్బంది వార్డు ప్రజలుపాల్గొన్నారు.

## మృతి చెందిన పారిశుద్ధ కార్మికుల కుటుంబ సభ్యులకు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎఐటియుసి ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్కు వినతి.

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి



ఎమ్మిగనూరు జనవరి 3 సోమవారం మున్సిపల్ పరిధిలో పని చేస్తున్నటువంటి పారిశుద్ధ్య కార్మికులు 2020 నుండి 2025 సంవత్సరం వరకు 13 మంది కార్మికులు చని పోయినా, మునిసిపల్ కమిషనర్ ఉద్యోగాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాడని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి మునిసిపల్,కార్పొరేషన్ పరిధిలో మృతి చెందిన కార్మికుల కుటుంబాల్లో ఉద్యోగాలు ఇస్తున్నారు, అని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప వారన్నారు.ఎమ్మిగనూరు మున్సిపల్ కార్మికులు దళితులు మైనారిటీలు అయినందుకేనా ఈ నిర్లక్ష్యం, పలుమార్లు మునిసిపల్ కమిషనర్ కు విన్నవించిన, ఎక్స్‌గ్రేషియా కావాలంటే ఉద్యోగం రాదు అని, వారి కడుపులు కొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, అనంతపూర్ డిఎం ఆఫీస్ కి ఫార్వర్డ్ చేశామని చెప్పడం సరికాదని, వారి కుటుంబ సభ్యులకు రెండు లక్షలు ఎక్స్‌గ్రేసియా చెల్లించి, కొత్త కార్మికులను విధుల్లోకి తీసుకుంటే , నాలుగు నుండి ఐదు లక్షలు వస్తాయని, జాతర సందర్భంగా కార్మికులతో పని చేయించుకొని, తీసివేయడం సరికాదని, ఓడ దాటే అంతవరకు ఓడ మల్లన్న ఓడ దాటిన తర్వాత బోడి మల్లన్న అన్న చందంగా మునిసిపల్ కమిషనర్ వ్యవహరిస్తున్నారని, పెరిగిన పట్టణ జనాభా కు తగ్గట్టు 34 వార్డులలో కార్మికులను పెంచుకునేందుకు అవసరమున్న ఉన్న కార్మికులతోనే వెట్టిచాకిరి చేయిస్తూ, కార్మికులను దూషిస్తున్నారని, మృతిచెందన కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం వచ్చేంతవరకు ఏఐటీయుసి నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మగురుడు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు , శివ చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులు . సుమాంజలి, హుస్సేన్,బి ఆధారమ్మ,ఆశ లక్ష్మి, నసీమా, రాజారాం,మధు,జయరాజ్, తదితరులు పాల్గొన్నారు

# వరుసగా ఎనిమిదోసారి..

# రికార్డు బ్రేక్ చేయనున్న నిర్మలమ్మ

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరో సరికొత్త రికార్డు సృష్టించబోతున్నారు.

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరో సరికొత్త రికార్డు సృష్టించబోతున్నారు ప్రస్తుత ఆర్థిక సంవత్సరాని (2025–26)కి సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్‌ను రేపు నిర్మలమ్మ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. వరుసగా ఎనిమిదో సారి కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పించనున్నారు. తద్వారా వరుసగా ఎనిమిదిసార్లు పార్లమెంటులో కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన మంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డు నెలకొల్పనున్నారు.

నిర్మలమ్మ ఇప్పటికే ఒక తాత్కాలిక బడ్జెట్, ఏడు పూర్తిస్థాయి బడ్జెట్‌లు సమర్పించిన విషయం తెలిసిందే. రేపు అంటే ఫిబ్రవరి ఒకటో తేదీన సమర్పించే బడ్జెట్ ఎనిమిదవది. ఈ బడ్జెట్‌తో వరుసగా ఎనిమిదోసారి బడ్జెట్‌ను సమర్పించిన ఆర్థిక మంత్రిగా నిర్మలమ్మ రికార్డు సృష్టించనున్నారు. ఈ బడ్జెట్‌తో మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ 10 బడ్జెట్‌ల రికార్డుకు నిర్మలమ్మ చేరువకాను న్నారు. మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ 1959–1964 మధ్య ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో మొత్తం 6 బడ్జెట్‌లు, 1967–69 మధ్య 4 బడ్జెట్‌లు సమర్పించారు. మాజీ ఆర్థిక మంత్రులు పి చిదంబరం 9 బడ్జెట్‌లు, ప్రణబ్ ముఖర్జీ 8 బడ్జెట్‌లను సమర్పించారు.



అయితే, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హయాంలో వరుసగా ఎనిమిది బడ్జెట్‌లను ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డు సృష్టించబోతున్నారు. అంతేకాదు మోదీ హయాంలో అత్యధిక బడ్జెట్‌లను సమర్పించిన మంత్రిగా కూడా నిలవనున్నారు. 2019లో నరేంద్రమోదీ సారధ్యంలో రెండో దఫా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి 2019–20 ఆర్థిక సంవత్సరం నుంచి 2023–24 ఆర్థిక సంవత్సరం వరకూ వరుసగా ఐదు పూర్తి స్థాయి బడ్జెట్లను కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. గతేడాది సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తాత్కాలిక బడ్జెట్ పార్లమెంటుకు సమర్పించారు. ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికల అనంతరం 2024–25కి సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. వరుసగా ఏడవ సారి బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పించారు. ఇప్పుడు ఎనిమిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టి రికార్డు నెలకొల్పనున్నారు. కాగా, మోదీ తొలి విడత మంత్రి వర్గంలో (2014) పరిశ్రమలు, వాణిజ్యశాఖ మంత్రిగా నిర్మలా సీతారామన్ బాధ్యతలు చేపట్టారు. 2017లో కీలకమైన రక్షణ శాఖ బాధ్యతలు అప్పగించారు. ఆ తర్వాత 2019లో రెండోసారి ప్రధాని మోదీ ఎన్నికైన తర్వాత ఏర్పాటైన కేంద్ర మంత్రి వర్గంలోనూ చోటు దక్కించుకున్న నిర్మలా సీతారామన్‌కు అత్యంత కీలకమైన ఆర్థికశాఖను అప్పగించారు నరేంద్రమోదీ. నాటి నుంచి దేశీయ ఆర్థిక రంగంలో మలి విడుత ఆర్థిక సంస్కరణలను పరుగులెత్తించారు. కేంద్ర మంత్రివర్గంలో మూడోసారి వరుసగా చోటు దక్కించుకున్న ఏకైక మహిళా నాయకురాలిగా నిర్మలా సీతారామన్ రికార్డు నెలకొల్పారు.

**మోదీ హయాంలో అత్యధిక బడ్జెట్‌లను సమర్పించిన మంత్రిగా కూడా నిలవనున్నారు. 2019లో నరేంద్రమోదీ సారధ్యంలో రెండో దఫా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి 2019–20 ఆర్థిక సంవత్సరం నుంచి 2023–24 ఆర్థిక సంవత్సరం వరకూ వరుసగా ఐదు పూర్తి స్థాయి బడ్జెట్లను కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు.**

# పార్లమెంట్ ముందుకు ఆర్థిక సర్వే..

పార్లమెంట్‌లో బడ్జెట్ సమర్పించడానికి ముందు 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక సర్వేను 2024–25) కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఉభయసభల్లో ప్రవేశపెట్టారు.

కేంద్ర బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. కేంద్రంలో ఎన్డీయే సర్కార్ మూడోసారి సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెట్టబోతోంది. శనివారం ప్రస్తుత ఆర్థిక సంవత్సర (2025–26) బడ్జెట్‌ను సమర్పించనుంది. ఈ నేపథ్యంలో పార్లమెంట్‌లో బడ్జెట్ సమర్పించడానికి ముందు 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక సర్వేను 2024–25) కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఉభయసభల్లో ప్రవేశపెట్టారు. ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం అనంతరం ఆమె ఆర్థిక సర్వేను పార్లమెంట్‌కు సమర్పించారు.

గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఆర్థిక సర్వే. ఏటా దీని ఆధారంగానే కేంద్ర బడ్జెట్ రూపకల్పన ఉంటుంది. ఆర్థిక మంత్రిత్వశాఖ రూపొందించే ఈ సర్వే రానున్న రోజుల్లో దేశం ముందున్న సవాళ్లు, వాటిని ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యలను ముందుగానే అంచనా వేసి పలు సూచనలను చేస్తుంది.

దేశ ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా ఉందనే విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. కేవలం దేశ ఆర్థిక పరిస్థితులను తెలియజేయడమే కాకుండా.. ప్రధాన రంగాలైన వ్యవసాయం, పారిశ్రామికోత్పత్తి, మౌలిక సదుపాయాలు, ఎగుమతి దిగుమతులు, విదేశీ మారక నిల్వలు, నగదు చలామణి, ఉద్యోగాలు, ధరల పెరుగుదల వంటి అంశాలను కూడా వివరిస్తుంది. ప్రభుత్వ విధాన నిర్ణయాలు, వాటివల్ల కలుగుతున్న ఫలితాలను కూడా విశ్లేషిస్తుంది. బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వేను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. 1950–51 నుంచి యూనియన్ బడ్జెట్ తోపాటు ఆర్థిక సర్వేను పార్లమెంటులో ప్రవేశ పెట్టే వారు. అయితే, 1960వ దశకం నుంచి కేంద్ర బడ్జెట్ సమర్పించడానికి ఒక రోజు ముందు ఆర్థిక సర్వేను పార్లమెంటులో ప్రవేశ పెడుతున్నారు.

# పద్దుకు వేళాయెరా..




మరికొద్ది గంటల్లో కేంద్ర బడ్జెట్ ఆవిష్కృతం కానున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025–26)గాను పార్లమెంట్‌లో శనివారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నారు. ఎప్పట్లాగే ఈసారీ సమాజంలోని ఆయా వర్గాలు, ముఖ్యంగా మధ్యతరగతి ప్రజానీకం, సగటు ఉద్యోగులు పద్దుపై బోలెడు ఆశలు, అంచనాలు పెట్టుకున్నారు. ప్రధానంగా వ్యక్తిగత ఆదాయ పన్నుకు సంబంధించి ఊరటనివ్వాలని పెద్ద ఎత్తున కోరుతున్నారు. మరి వాటిని మోదీ సర్కారు ఏ మేరకు నెరవేరుస్తుందో చూడాలి.

ఇక రాబో యే బడ్జెట్‌పైనున్న టాప్–10 అంచనాలివే..

**ఐటీ శ్లాబులు–రేట్లు**

కొత్త, పాత వ్యక్తిగత ఆదాయ పన్ను (ఐటీ) విధానాల్లో శ్లాబులు, రేట్లను మార్చాలని ట్యాక్స్‌పేయర్స్ కోరుకుంటున్నారు. అయితే ఐదేండ్ల కిందట కొత్త ఆదాయ పన్ను విధానాన్ని తీసుకొచ్చిన మోదీ సర్కారు.. అప్పట్నుంచి పాత ఆదాయ పన్ను విధానం జోలికే వెళ్లడం లేదు. కొత్త విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చడానికే ప్రతీ బడ్జెట్‌లో సవరణలు చేస్తూ వస్తున్నది. దీంతో ఈసారి కొత్తదానిలో వార్షిక ఆదాయం రూ.20 లక్షలు, అంతకుమించి ఉంటేనే 30 శాతం పన్ను వేయాలన్న డిమాండ్లు భారీగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రూ.15 లక్షలు దాటితే 30 శాతం పన్ను పడుతున్నది. అలాగే రూ.12–15 లక్షల శ్లాబుపై వర్తిస్తున్న 20 శాతం పన్నును 15 శాతానికి కుదించి.. కొత్తగా రూ.10–15 లక్షల శ్లాబును తీసుకురావాలని కోరుతున్నారు.

**స్టాండర్డ్ డిడక్షన్**

కొత్త ఆదాయ పన్ను విధానంలో స్టాండర్డ్ డిడక్షన్‌ను లక్ష రూపాయలకు పెంచాలని పన్ను చెల్లింపుదారులు కోరుతున్నారు. పెంచితే మరింత మంది ట్యాక్స్‌పేయర్స్ కొత్త విధానంలోకి వచ్చే వీలుందని నిపుణులూ చెప్తున్నారు. ఇక కిందటి బడ్జెట్‌లో రూ.50వేల నుంచి రూ.75వేలకు పెంచిన విషయం తెలిసిందే. మరోవైపు పాత పన్ను విధానంలోనూ స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.75వేలకు పెంచాలన్న డిమాండ్లు వస్తున్నాయి.

**పన్ను మినహాయింపు**

కొత్త ఆదాయ పన్ను విధానంలో ఇప్పుడు వార్షిక ఆదాయం రూ.3 లక్షలదాకా ఉంటే ఎలాంటి పన్ను లేదు. అయితే దీన్ని రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక పాత ఆదాయ పన్ను విధానంలోనూ ఈ పన్ను మినహాయింపు పరిమితిని ప్రస్తుతమున్న రూ.2.5 లక్షల నుంచి 3 లక్షలకు పెంచాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.

**ఆదాయ పన్ను రిబేటు**

ప్రస్తుతం వ్యక్తిగతంగా పన్ను సహిత ఆదాయం ఏటా రూ.7 లక్షలదాకానే ఉంటే పూర్తిగా ట్యాక్స్ రిబేటుకు వీలుంటున్నది. అయితే దీన్ని ఈసారి బడ్జెట్‌లో రూ.10 లక్షలకు పెంచాలని ట్యాక్స్‌పేయర్స్ కోరుతున్నారు. కొత్త ఆదాయ పన్ను విధానంలో రావాలని కోరుతున్న ఈ మార్పుతో మధ్యతరగతి వర్గాలకు పెద్ద ఊరట లభిస్తుందని చెప్తున్నారు. వినిమయ శక్తి కూడా పెరిగి మార్కెట్‌కు కొత్త ఉత్సాహం వస్తుందనీ నిపుణులు పేర్కొంటున్నారు.

**సెక్షన్ 80సీ**

కొత్త ఆదాయ పన్ను విధానంలోనూ పొదుపు, పెట్టుబడులను ప్రోత్సహించేందుకు ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ ప్రయోజనాలను తేవాలని పలువురు ఎక్స్‌పర్ట్స్ సూచిస్తున్నారు. ప్రస్తుతం పాత ఆదాయ పన్ను విధానంలో సెక్షన్ 80సీ కింద ఏటా గరిష్ఠంగా రూ.1.5 లక్షలదాకా పన్ను మినహాయింపులను ట్యాక్స్‌పేయర్స్ క్లెయిం చేసుకోవచ్చన్న సంగతి విదితమే. ఇదిలావుంటే దీన్ని రూ.2 లక్షలకు పెంచాలని పాత ఆదాయ పన్నును ఎంచుకొంటున్నవారూ డిమాండ్ చేస్తున్నారు.

**ఎన్‌పీఎస్‌కు ప్రోత్సాహకాలు**

నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్)ను మరింత మంది ఎంచుకొనేలా ఈ బడ్జెట్‌లో పలు నిర్ణయాలు, ప్రోత్సాహకాలు ఉండొచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనికి పూర్తిగా పన్ను మినహాయింపును కల్పించవచ్చని, పాత ఆదాయ పన్ను విధానంలో ఉన్నట్టుగానే.. కొత్త ఆదాయ పన్ను విధానంలోనూ ఎన్‌పీఎస్‌కు రూ.50వేలదాకా అదనపు పన్ను ప్రయోజనాలను కల్పించవచ్చని చెప్తున్నారు.

**హెచ్‌ఆర్‌ఏ ప్రయోజనాలు**

మెట్రోపాలిటన్ ప్రాంతాలకుతోడు ద్వితీయ శ్రేణి నగరాల్లో ఉంటున్నవారికీ హౌజ్ రెంట్ అలవెన్స్ (హెచ్‌ఆర్‌ఏ) ప్రయోజనాలు అందేలా ఈసారి బడ్జెట్‌లో చర్యలుంటాయని అంచనా. బేసిక్ సాలరీలో 40 శాతానికి బదులుగా 50 శాతానికి హెచ్‌ఆర్‌ఏ మినహాయింపుల్ని పెంచవచ్చని చెప్తున్నారు.

**సెక్షన్ 80డీ**

పెరిగిన ఖర్చుల దృష్ట్యా ఆరోగ్య బీమా ప్రీమియంలూ పెరిగిపోతున్నాయి. సమగ్ర కవరేజీ కోసం మరింత ఖర్చు చేయాల్సిన పరిస్థితి పాలసీదారులకు వచ్చింది. దీంతో కొత్త ఆదాయ పన్ను విధానంలో ఆరోగ్య బీమా కోసం చేసే ప్రీమియం చెల్లింపులపై ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 80డీ కింద ఉండే ప్రయోజనాలను వర్తింపజేయాలని కోరుతున్నారు.

**సెక్షన్ 80జీ/80టీటీఏ**

స్వచ్ఛంధ సంస్థలకు విరాళాలు పెరిగేలా, బ్యాంకుల్లో పొదుపును ప్రోత్సహించేలా ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 80జీ/సెక్షన్ 80టీటీఏ ప్రయోజనాలను కొత్త ఆదాయ పన్ను విధానంలోనూ అమలుపర్చవచ్చని అంచనా.

**గృహ రుణగ్రహీతల కోసం..**

నిర్మాణ రంగానికి ఊతమిచ్చేలా స్థిరాస్తి కొనుగోలుదారులకు వివిధ రకాల పన్ను ప్రయోజనాలను బడ్జెట్‌లో ప్రకటిస్తారని అంచనాలున్నాయి. ఇందులో భాగంగానే గృహ రుణగ్రహీతలకు అసలు, వడ్డీ చెల్లింపులపై పన్ను మినహాయింపులను పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి. రూ.2 లక్షలదాకా పన్ను ప్రయోజనాలను ట్యాక్స్‌పే యర్స్ క్లెయిం చేసుకోవచ్చు. అయితే దీన్ని రూ.3 లక్షలకు పెంచవచ్చని అంటున్నారు. అలాగే ఆదాయ పన్ను రిటర్ను (ఐటీఆర్)ల ప్రక్రియను సులభతరం చేయవచ్చని కూడా చెప్తున్నారు.

# ఆలయాల్లో వీఐపీ దర్శనాలు రద్దు చేయాలని సుప్రీంలో పిల్..



దేశవ్యాప్తంగా ఉన్న దేవాలయాల్లో వీఐపీ దర్శనాలు కల్పించడాన్ని రద్దు చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టులో తాజాగా ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. అయితే దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. వీఐపీ దర్శనాలు, ఆలయాల నిర్వహణ విషయాల్లో తాము జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది.

దేశవ్యాప్తంగా ఉన్న ఆలయాల్లో వీఐపీలకు ప్రత్యేక దర్శనాలు కల్పించడం వల్ల.. సామాన్య భక్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వీఐపీలకు స్పెషల్ దర్శనాలు కల్పించడం వల్ల.. గంటల తరబడి మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు క్యూలైన్లలోనే పడిగాపులు కాయాల్సి వస్తోంది. ఇలా రద్దీ ఎక్కువగా ఉన్నపుడు తోపులాటలు, తొక్కిసలాటలు జరిగి దేశవ్యాప్తంగా పలు విషాద ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టులో ఒక పిల్ దాఖలైంది. ఆలయాల్లో వీఐపీ దర్శనాలు కల్పించడం ఆపాలని పిటిషనర్ కోరగా.. అందుకు నిరాకరించింది. ఇప్పుడు ఈ పిటిషన్‌కు సంబంధించి ఎలాంటి ఆదేశాలను కూడా జారీ చేయడానికి కోర్టు ఒప్పుకోలేదు.

ఈ పిల్‌పై సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిల్‌పై విచారణ జరుపుతోంది. అయితే పిటిషనర్ లేవనెత్తిన అంశాలు నిజమేనని ధర్మాసనం ఏకీభవించినప్పటికీ.. కోర్టు స్వంతంగా ఎలాంటి ఉత్తర్వులు లేదా మార్గదర్శకాలను జారీ చేయడం సరైంది కాదని స్పష్టం చేసింది. ఈ విషయంలో రాష్ట్ర సంస్థలు తమ విచక్షణ ప్రకారం.. అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవచ్చని వెల్లడించింది.

అంతేకాకుండా ఆలయాల్లో వీఐపీ దర్శనానికి అదనపు రుసుములు వసూలు చేయడాన్ని పిటిషనర్ వ్యతిరేకించారు. దేవాలయాల్లో కొంతమందికి ప్రాధాన్యత ఇచ్చి.. వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆకాష్ వశిష్ఠ అనే లాయర్ పిల్ దాఖలు చేశారు. అయితే ఈ పిల్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి కోర్టు అంగీకరించలేదు. ఈ అంశంపై సమాజం, ఆలయ నిర్వహణ నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ విషయంలో కోర్టు ఎలాంటి దిశానిర్దేశం చేయదని వెల్లడించింది.

దేశంలో 12 జ్యోతిర్లింగాలు ఉన్నందున కొన్ని నియమ నిబంధనలు అవసరం అని లాయర్ ఆకాష్ వశిష్ఠ పేర్కొన్నారు. ఆలయాల్లో వీఐపీ దర్శనం వ్యవస్థ మొత్తం ఏకపక్షంగా ఉందని తెలిపారు. బృందావనంలోని శ్రీ రాధా మదన్ మోహన్ ఆలయానికి చెందిన విజయ్ కిషోర్ గోస్వామి కూడా ఇదే అంశంపై దాఖలు చేసిన పిటిషన్‌పైనా కోర్టు విచారణ జరుపుతోంది. దేవాలయాల్లో వీఐపీ సంస్కృతి రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, ఆర్టికల్ 21లో పొందుపరచబడిన సమానత్వ హక్కును ఉల్లంఘించడమేనని ఆ వ్యాజ్యంలో పిటిషనర్ పేర్కొన్నారు. అయితే వీటన్నింటినీ విన్న కోర్టు.. వీఐపీ దర్శన విధానాలకు సంబంధించి ఆలయ నిర్వహణ నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని వెల్లడించింది.

# మహా కుంభమేళాలో 100 అడుగుల భారీ సర్పం..

ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13న ప్రారంభమైన కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు పోటెత్తుతున్నారు. 18 రోజుల్లోనే దాదాపు 28 కోట్ల మంది స్నానాలు చేసినట్టు నివేదికలు చెబుతున్నాయి. అయితే, మౌని అమావాస్య సందర్భంగా తొక్కిసలాటలో దాదాపు 30 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. కోట్లాది మంది భక్తులు ఒకేసారి తరలిరావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఇదే సమయంలో కుంభమేళాకు సంబంధించిన పలు ఫోటోలు, వీడియోలతో తప్పుడు ప్రచారాలు కూడా చేస్తున్నారు.

ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. జనవరి 29న మౌని అమావాస్య రోజున పుణ్యస్నానాలు ఆచరించడానికి దాదాపు 8 కోట్ల మంది తరలివచ్చారు. దీనికి అనుగుణంగా గంగా, యమునా, సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమం వద్ద 'అమృత స్నాన్' కోసం ఏర్పాట్లు చేశారు. ఇక, యాత్రికుల రాకపోకలను సజావుగా సాగించేందుకు రైల్వే కూడా అదనంగా 190 ప్రత్యేక రైళ్లు నడపింది. ప్రయాగ్‌రాజ్ నుంచి ప్రతి నాలుగు నిమిషాలకు రైళ్లు అందుబాటులో తీసుకొచ్చింది భారతీయ రైల్వే.

పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు కూడా కుంభమేళాలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం కూడా భద్రతను భారీగా పెంచింది. ఏఐ సాంకేతికతతో పనిచేసే సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లను పెద్ద ఎత్తున మోహరించింది. మహాకుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గా ప్రకటించారు. స్థానికులు ఫోర్ వీలర్స్ వాడొద్దని, దీనికి బదులుగా ద్విచక్ర వాహనాలను ఉపయోగించాలని అధికారులు సూచించారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే యాత్రికుల రాకపోకలను సులభతరం చేయడానికి నడకకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.



కాగా, కొందరు భక్తులు కుంభమేళాలో స్నానం చేస్తూ ఉండగా వెనుక ఓ పెద్ద పాము నీటిలో నుంచి లేచినట్లుగా ఓ వీడియో వైరల్ అవుతోంది. కుంభమేళాలో 100 అడుగుల పొడవైన పాము కనిపించిందంటూ వైరల్ అవుతోన్న ఈ వీడియోను లక్ష మందికి పైగా లైక్ చేశారు. వైరల్ అవుతున్న వీడియోలో నిజం లేదని తెలుగు పోస్ట్ తేల్చింది. 100 అడుగుల భారీ సర్పం కుంభమేళాలో కనిపించిందంటూ జరుగుతున్న ప్రచారం నిజం కాదు.

తెలుగు పోస్ట్ టీమ్ సంబంధిత కీవర్డ్స్‌తో గూగుల్‌లో సెర్చ్ చేయగా భారీ సర్పం కనిపించినట్లు ఎలాంటి వార్తా కథనాలు లభించలేదు. అంత భారీ పాము కుంభమేళాలో కనిపించి ఉంటే తప్పకుండా వార్తల్లో వచ్చి ఉండేది. ఇదే తరహాలో పలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.. భారీ పాము నీళ్లలో కనిపిస్తూ ఉన్నా కూడా అక్కడే ఉన్న ప్రజలు ఏ మాత్రం ఆందోళన చెందకుండా ఉండడం వీడిలో చూడొచ్చు. అక్కడి వ్యక్తుల్లో హావభావాల్లో ఎలాంటి తేడాలు కనిపించలేదని వీడియోను నిశితంగా పరిశీలిస్తే అర్థం అవుతోంది. భారీ సర్పం కనిపించిందనే అంశంపై విశ్వసనీయ నివేదికలు లేకపోవడం వీడియో నకిలీదని నిర్ధారణకు వచ్చాం. వైరల్ వీడియోకు సంబంధించి సరైన ఆధారాలు లభించకపోవడం, వీడియోలో పలు లోపాలు ఉండటం మహాకుంభమేళా వద్ద భారీ పాము కనిపించిందనే వాదనల్లో నిజం లేదు. వీడియో ఖచ్చితంగా ఏఐ సృష్టి అనే అనుమానాలకు బలం చేకూర్చుతుంది.

# రాష్ట్రపతి ప్రసంగం.. పోలవరం ప్రాజెక్ట్‌పై కీలక ప్రకటన



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రసంగిస్తున్నారు. ఈ బడ్జెట్ సమావేశాలు రెండు విడల్లో జనవరి 31 నుంచి ఏప్రిల్ 13 వరకు జరుగుతాయి. తొలి విడతలో మొత్తం 9 రోజులపాటు ఫిబ్రవరి 13 వరకు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశాల్లోనే పలు కీలక బిల్లులు ముఖ్యంగా వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తున్నారు. తొలుత ఇటీవల మరణించిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి మన్మోహన్ సేవలను కొనియాడారు. అలాగే, మహాకుంభమేళా తొక్కిసలాటలో మృతిచెందిన భక్తులకు నివాళులర్పించారు. మహాకుంభమేళాలో కోట్లాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారని అన్నారు. విద్యా రంగంపై తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు.

'డిజిటల్ టెక్నాలజీ రంగంలో ప్రస్తుతం భారత్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది.. యూపీఐ లావాదేవీల విధానం చూసి అభివృద్ధి చెందిన దేశాలే ముక్కున వేలేసుకుంటున్నాయి.. సామాజిక న్యాయం, సమానత్వానికి మా ప్రభుత్వం డిజిటల్ టెక్నాలజీని ఓ సాధనంగా వినియోగిస్తోంది' అని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ దిశగా కృషి చేస్తోందని అన్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం రూ.12 వేల కోట్లు కేటాయించామని తెలిపారు. వక్ఫ్ బోర్డ్ సంస్కరణపై దృష్టి సారించిందని చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా లక్షలాది మంది పేదల సొంతింటి కల నెరవేరబోతోందని అన్నారు. 3 కోట్ల మంది పేదలకు ఇళ్లను నిర్మిస్తున్నామని చెప్పారు. బడ్జెట్‌లో రైతులు, మహిళలు, యువతకు ప్రాధాన్యత ఇస్తున్నాం.. భారతీయుడు అంతరిక్షంలో అడుగుపెట్టే రోజు ఎంతో దూరంలో లేదన్నారు. 'ఇటీవలే ఇస్రో 100 వ ప్రయోగం విజయవంతంగా నిర్వహించింది.. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు అందుబాటులోకి వచ్చాయి.. ప్రభుత్వ ఉద్యోగులు కూడా మధ్య తరగతివారే కాబట్టి వారి కోసం 8వ వేతన సంఘాన్ని నియమించినట్టు' తెలిపారు. 'దేశ అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ చేరాలి.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు లబ్ది చేకూర్చుతున్నాయి.. 70 ఏళ్ల దాటిన 6 కోట్ల మందికి ఆరోగ్య భీమా.. లక్‌పతి దీదీ పథకం ద్వారా 3 లక్షల మంది మహిళలను లక్షాధికారులను చేయాలనేదే ప్రభుత్వం లక్ష్యం.. డ్రోన్ దీదీ స్కీమ్ మహిళలకు ఉపయోగపడుతోంది... నేషనల్ రిసెర్చ్ ఫౌండేషన్ ప్రారంభించాం.. భారత్‌ను ఇన్నోవేషన్ పవర్ హబ్‌గా మార్చాలన్నదే లక్ష్యం.. ఇటీవలే ఇండియా ఏఐ మిషన్ ప్రారంభించాం... త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోంది.. ఖేలో ఇండియా దేశంలో యువతకు ఎంతో ఉపయోగపడు తోంది.. ఒలింపిక్స్, పారా ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు సత్తాచాటుతున్నారు..వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా అడుగులు పడుతున్నాయి.. ' అని రాష్ట్రపతి తెలిపారు.

# వడ్డీ రేట్లు మార్చిన దిగ్గజ బ్యాంక్..




బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలను కుంటున్న వారికి అలర్ట్. ప్రముఖ బ్యాంక్ అయిన యాక్సిస్ బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీ రేట్లను సవరించింది. కొత్త వడ్డీ రేట్లు జనవరి 27వ తేదీ నుంచే అమలులోకి వచ్చినట్లు తెలిపింది. గరిష్ఠంగా 7.75 శాతం మేర వడ్డీ ఆఫర్ చేస్తోంది. మరి లేటెస్ట్ ఎఫ్‌డీ రేట్లు, గరిష్ఠ రేట్ల మెచ్యూరిటీ టెన్యూర్ వంటి పూర్తి వివరాలు తెలుసుకుందాం

మీరు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలనుకుంటున్నారా? అయితే మీకో అలర్ట్. ప్రైవేట్ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన యాక్సిస్ బ్యాంక్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరించింది. సవరించిన కొత్త వడ్డీ రేట్లను జనవరి 27వ తేదీ నుంచే అమలులోకి తీసుకొచ్చినట్లు తమ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలియజేసింది. వడ్డీ రేట్ల సవరణ ద్వారా జనరల్ కస్టమర్లకు 3 శాతం నుంచి 7.25 శాతం వరకు వడ్డీ రేట్లు కల్పిస్తుండగా.. సీనియర్ సిటినజ్లకు అదనంగా 50 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ ఇస్తోంది. అంటే గరిష్ఠ వడ్డీ రేట్లు 7.75 శాతం వడ్డీ లభిస్తోంది. ఆ వివరాలు తెలుసుకుందాం.

గరిష్ఠ వడ్డీ రేట్లు ఈ స్కీమ్ ద్వారానే..

యాక్సిస్ బ్యాంక్ వడ్డీ రేట్ల సవరణ తర్వాత రూ.3 కోట్ల లోపు ఉండే రిటైల్ డిపాజిట్లపై 7 రోజుల నుంచి 10 ఏళ్ల వరకు టెన్యూర్ డిపాజిట్లపై జనరల్ కస్టమర్లకు 3 శాతం నుంచి 7.25 శాతం, సీనియర్ సిటిజన్లకు 3.50 శాతం నుంచి 7.75 శాతం వడ్డీ ఇస్తోంది. గరిష్ఠ వడ్డీ రేటు 15 నెలల నుంచి 2 ఏళ్ల మెచ్యూరిటీ పీరియడ్ గల ఎఫ్‌డీ స్కీమ్ పైన ఇస్తోంది. ఇందులో జనరల్ కస్టమర్లకు 7.25 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.75 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.

యాక్సిస్ బ్యాంక్ లేటెస్ట్ ఎఫ్‌డీ రేట్లు..

- 7 రోజుల నుంచి 29 రోజుల వరకు సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేట్లు 3.50 శాతంగా ఉన్నాయి
- 30 రోజుల నుంచి 45 రోజుల వరకు సీనియర్లకు 4 శాతం వడ్డీ ఇస్తోంది.
- 46 రోజుల నుంచి 60 రోజుల టెన్యూర్ డిపాజిట్లపై 4.75 శాతం వడ్డీ లభిస్తోంది.
- 61 రోజుల నుంచి 87 రోజుల వరకు 5 శాతం, 88 రోజుల నుంచి 3 నెలల 24 రోజుల వరకు 5.25 శాతం వడ్డీ ఇస్తోంది.
- 3 నెలల 25 రోజుల నుంచి 6 నెలల వరకు 5.25 శాతం వడ్డీ ఇస్తోంది.
- 6 నెలల నుంచి 9 నెలల వరకు 6.25 శాతం, 9 నెలల నుంచి ఏడాది లోపు 6.50 శాతం వడ్డీ ఇస్తోంది.
- ఏడాది నుంచి 15 నెలల వరకు 7.20 శాతం, 15 నెలల నుంచి 2 ఏళ్లలోపు వరకు 7.75 శాతం వడ్డీ ఇస్తోంది.
- 2 సంవత్సరాల నుంచి 5 ఏళ్ల వరకు 7.60 శాతం వడ్డీ ఇస్తోంది.
- 5 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాల వరకు 7.75 శాతం ఇస్తోంది.

# మార్పుల నుంచి సెక్షన్ లిమిట్ పెంపు వరకు..




బడ్జెట్ 2025కు ఇంకొద్ది రోజులే ఉంది. ఈ క్రమంలో ఎవరి డిమాండ్లను వారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ముందుంచుతున్నారు. అయితే ఎప్పుడూ పన్ను చెల్లింపుదారులు.. బడ్జెట్‌లో ప్రకటనల గురించి ఆసక్తిగా చూస్తుంటారన్న సంగతి తెలిసిందే. ఈసారి కూడా మధ్యతరగతి వర్గం ఆదాయపు పన్నుకు సంబంధించి కొన్ని మార్పుల్ని కోరుకుంటున్నారు. అవేంటో చూద్దాం.

వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26కు సంబంధించి వార్షిక బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం.. ఫిబ్రవరి 1న పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. ఫిబ్రవరి 1న, ఉదయం 11 గంటల సమయంలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్.. లోక్‌సభలో ప్రవేశపెడతారు. ఈసారి కూడా బడ్జెట్ సమావేశాల్ని రెండు విడతల్లో నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 1న బడ్జెట్‌కు ముందుగానే.. జనవరి 31న ఆర్థిక సర్వేను పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. దేశ ఆర్థిక పరిస్థితుల్ని తెలియజేసేదే ఆర్థిక సర్వే. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇదే తొలి పూర్తి స్థాయి బడ్జెట్ కాబట్టి అంచనాలు ఎక్కువే ఉన్నాయి. ముఖ్యంగా మధ్యతరగతి వర్గం.. ఆదాయపు పన్ను విధానంలో కీలక మార్పులు కోరుకుంటోంది. ఆదాయపు పన్నుకు సంబంధించి.. వారేం కోరుకుంటున్నారో ఇక్కడ చూద్దాం.

టాక్స్ శ్లాబుల్లో మార్పులు- మధ్యతరగతి వర్గానికి వ్యక్తిగత ఆదాయపు పన్నుకు సంబంధించి మరింత ఊరట కలిగించేలా నిర్మలమ్మ నిర్ణయం తీసుకోవాలని ప్రధాన డిమాండ్‌గా ఉంది. కనీస పన్ను మినహాయింపు పరిమితి ప్రస్తుతం రూ. 3 లక్షలుగా ఉండగా.. రూ. 4 లక్షలకు పెంచడం తప్పనిసరి అని.. ఇంకా టాక్స్ రిబేట్ లిమిట్ రూ. 7 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచాలని టాక్స్2విన్ సీఈఓ అభిషేక్ సోనీ కోరుతున్నారు. రూ. 15 లక్షల్లోపు ఆదాయం ఉన్న వారికి టాక్స్ రేట్లు తగ్గించాలని క్లియర్‌టాక్స్ టాక్స్ ఎక్స్‌పర్ట్ షెఫాలీ ముంద్రా అంటున్నారు.

ఇల్లు కొనుగోలు చేసే వారు లేదా నిర్మించుకోవాలనుకునే వారి కోసం కూడా వారిని ప్రోత్సహించేందుకు కొత్త పన్ను విధానంలో కీలక ప్రకటనలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

హోం లోన్లకు సంబంధించి పన్ను తగ్గింపు పరిమితి పెంచి ప్రోత్సాహకాల్ని ఇవ్వడం అనేది కూడా ప్రధాన డిమాండ్‌గా ఉంది. మినహాయింపు పరిమితిని రూ. 50 వేల నుంచి రూ. లక్షకు పెంచాలని ఇంకా.. విత్‌డ్రాయల్స్ కూడా పూర్తిగా టాక్స్ ఫ్రీ చేయాలని సోనీ డిమాండ్ చేస్తున్నారు.

టాక్స్‌పేయర్లకు సమానత్వం కింద.. ఎక్కువ జీవన వ్యయం ఉన్న నగరాలైన హైదరాబాద్, పుణె, బెంగళూరుల్లో కూడా హౌస్ రెంట్ అలవెన్స్ పరిమితిని 50 శాతానికి పెంచాలని కోరుతున్నారు.

సీనియర్ సిటిజెన్లకు పన్ను మినహాయింపు పరిమితిని రూ. 50 వేల నుంచి రూ. లక్షకు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల బడ్జెట్‌లో పెంచిన షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ టాక్స్‌ను తగ్గించాలని కోరుతున్నారు. సీనియర్ సిటిజెన్లకు ఊరట కలిగించేలా వారికి కనీస పన్ను మినహాయింపు పరిమితి తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. టాక్స్ సేవింగ్స్ ఇన్వెస్ట్‌మెంట్లు పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, ఎల్ఐసీ ప్రీమియం వంటి వాటిపై సెక్షన్ ని కొత్త పన్ను విధానానికి కూడా అమలు చేసి.. ఇంకా లిమిట్ పెంచాలని కోరుతున్నారు.

# ఎయిర్‌టెల్ గుడ్‌న్యూస్.. ఆ ప్లాన్ల ధరల తగ్గింపు..

## రూ. 469తో ఇప్పుడు 84 రోజుల వ్యాలిడిటీ.. అన్‌లిమిటెడ్!

ట్రాయ్ ఆదేశాల నేపథ్యంలో ఇటీవల రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ వాయిస్ ఓన్లీ ప్లాన్స్ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. వీటి కింద తక్కువ ధరల్లోనే ఎక్కువ రోజుల వ్యాలిడిటీతో.. అన్‌లిమిటెడ్ వాయిస్, ఎస్ఎంఎస్ సేవల్ని తీసుకొచ్చాయి. తాజాగా ఎయిర్‌టెల్ మరో గుడ్‌న్యూస్ చెప్పింది. తాజాగా తెచ్చిన ఈ ప్లాన్ ధరల్ని మరోసారి తగ్గించింది. ఇప్పుడు కొత్త ప్యాక్స్ అందుబాటులోకి వచ్చాయి.

దిగ్గజ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ శుభవార్త చెప్పింది. ఇటీవల తీసుకొచ్చిన వాయిస్ ఓన్లీ రీఛార్జ్ ప్లాన్ ధరల్ని మరోసారి సవరించింది. కిందటి సారి కంటే తక్కువ ధరలకే కొత్త ప్యాక్స్ ప్రవేశపెట్టింది. ఇప్పుడు ఈ వాయిస్, ఎస్ఎంఎస్ ఓన్లీ ప్లాన్ ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. కొద్దిరోజుల కిందట తీసుకొచ్చిన రెండు ప్లాన్ల ప్రయోజనాలు అలాగే ఉంచుతూ.. ఏ మార్పు చేయని ఎయిర్‌టెల్.. అంతకంటే తక్కువ ధరల్లోనే కొత్త ప్లాన్లను ప్రకటించడం విశేషం. ఇప్పటికే ఇవి రీఛార్జ్ ప్లాన్లలో అందుబాటులోకి వచ్చేశాయి. ఈ క్రమంలో పాత ప్యాక్స్‌ను వెబ్‌సైట్ నంచి తీసేసి అప్డేట్ చేసింది. ఇంతకుముందు ప్లాన్ ధరలు ఎలా ఉన్నాయి.. ఇప్పుడు ఎలా ఉన్నాయనేది చూద్దాం.

ఎయిర్‌టెల్ కొత్త ప్లాన్ ధర కేవలం రూ. 469 మాత్రమే. దీని కింద రీఛార్జ్ చేసుకుంటే.. ఏకంగా 84 రోజుల వ్యాలిడిటీతో అన్‌లిమిటెడ్ లోకల్ ఎస్టీడీ అండ్ రోమింగ్స్ కాల్స్ చేసుకోవచ్చు. ఇంకా 900లు లభిస్తాయి. దీంట్లో 3 నెలల పాటు అపోలో 24/7 సర్కిల్ మెంబర్‌షిప్ సహా హలో ట్యూన్స్ ప్రయోజనాల్ని కూడా పొందొచ్చు. దీనికి ముందు ఈ ప్లాన్ ధర రూ. 499 గా ఉండేది. అంటే దీనిపై రూ. 30 తగ్గించి అదే ప్లాన్ తీసుకొచ్చింది.

ఇక మరో ప్లాన్ విషయానికి వస్తే.. రూ. 1849తో ఉంది. ఇది యాన్యువల్ ప్లాన్ అని చెప్పొచ్చు. ఏకంగా 365 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. ఇక్కడ కూడా అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 3600 ఎస్ఎంఎస్‌లు వస్తాయి. ఇదే




ఎయిర్‌టెల్ కొత్త ప్లాన్ ధర కేవలం రూ. 469 మాత్రమే. దీని కింద రీఛార్జ్ చేసుకుంటే.. ఏకంగా 84 రోజుల వ్యాలిడిటీతో అన్‌లిమిటెడ్ లోకల్ ఎస్టీడీ అండ్ రోమింగ్స్ కాల్స్ చేసుకోవచ్చు. ఇంకా 900 లు లభిస్తాయి. దీంట్లో 3 నెలల పాటు అపోలో 24/7 సర్కిల్ మెంబర్‌షిప్ సహా హలో ట్యూన్స్ ప్రయోజనాల్ని కూడా పొందొచ్చు. దీనికి ముందు ఈ ప్లాన్ ధర రూ. 499 గా ఉండేది. అంటే దీనిపై రూ. 30 తగ్గించి అదే ప్లాన్ తీసుకొచ్చింది.

ప్రయోజనాలతో ఇటీవల తెచ్చిన ప్లాన్ ధర రూ. 1959 కాగా.. దాని కంటే ప్రస్తుత ప్యాక్ ధర రూ. 110 తక్కువగా ఉంది. దీనిపైనా అపోలో సర్కిల్, హలో ట్యూన్స్ బెనిఫిట్స్ పొందొచ్చు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఆదేశాల నేపథ్యంలోనే ఎయిర్‌టెల్ కొత్త ప్యాక్స్ ప్రకటించింది. ఇటీవల వాయిస్, ల కోసం ప్రత్యేకంగా రీఛార్జ్ ప్యాకేజీలు తీసుకురావాలని.. టెలికాం కంపెనీల్ని ట్రాయ్ ఆదేశించిన సంగతి తెలిసిందే. దీంతో.. ఎయిర్‌టెల్, జియో, వొడాఫోన్ ఐడియా ఇలా అన్నీ ప్రత్యేకంగా వాయిస్, కోసం డేటా లేకుండా ప్లాన్స్ తీసుకొచ్చాయి. అయితే.. వాటి ధరల్ని మరింత తగ్గించాలని ట్రాయ్ సూచించిన నేపథ్యంలోనే.. ఎయిర్‌టెల్ ఇప్పుడు తన ప్లాన్ ధరల్ని తగ్గించినట్లు గా తెలుస్తోంది. ఇదే సమయంలో రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా కూడా తమ ప్లాన్ రేట్లు సవరించొచ్చని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. అయితే.. ట్రాయ్ కొత్త నిర్ణయం ఆయా కంపెనీల ఆదాయంపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# అక్రమవలసదారులపై అమెరికా అరాచకం!



అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులను నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరిగి స్వేదేశాలకు పంపించి వేస్తున్నారు. ఈక్రమంలోనే వారిపై దారుణ చర్యలకు పాల్పడుతున్నారు. తాజాగా యూఎస్‌లో ఉంటున్న పలువురు అక్రమ బ్రెజీలియన్లను కాళ్లు, చేతులు కట్టేసి తాగేందుకు గుక్కెడు మంచి నీళ్లు కూడా ఇవ్వకుండా విమానంలో వారి దేశానికి పంపారు. కనీసం వారిని బాత్రూమ్‌లు కూడా వాడుకోనివ్వకుండా నరకం చూపించారు. అమెరికా తీరుపై బ్రెజిల్ సర్కారు ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

గతేడాది నవంబర్ నెలలో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించి వారం రోజుల క్రితమే 47వ దేశాధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు డొనాల్డ్ ట్రంప్. బాధ్యతలు చేపట్టిన తొలి రోజు నుంచే అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటున్నారు. వారిని తిరిగి స్వదేశాలకు పంపేందుకు అనేక ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా అమెరికానే అక్రమ వలసదారులను గుర్తించి.. 500 సైనిక విమానాల ద్వారా వారిని స్వదేశాలకు పంపుతోంది.

అయితే తాజాగా యూఎస్ సర్కారు.. బ్రెజిల్ నుంచి అక్రమంగా వచ్చి అమెరికాలో జీవిస్తున్న పలువురిని గుర్తించి తిరిగి వెనక్కి పంపింది. ఈక్రమంలోనే వారికి నరకం చూపించింది. జైల్లో ఉన్న ఖైదీల పట్ల చూపించే కనికరం కూడా చూపించకుండా తరలించడంపై బ్రెజిల్ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

అమెరికాలో అక్రమంగా వలస పొందుతున్న 80 మంది బ్రెజీలియన్లను ఆదివారం రోజు తిరిగి స్వదేశానికి పంపించింది. అయితే బ్రెజిల్ ఉత్తర నగరమైన మనౌస్‌లో ఆ విమానం ల్యాండ్ కాగా.. 80 మంది బ్రెజీలియన్ పౌరులు చేతులకు సంకెళ్లతో ఉన్నట్లు అక్కడి అధికారులు గుర్తించారు. ఈక్రమంలోనే వారందరినీ ప్రశ్నించగా అమెరికా వారికి చూపించిన నరకం గురించి చెప్పి కన్నీటి పర్యంతం అయ్యారు. ముఖ్యంగా తాము విమానంలో ఎక్కడానికి ముందే తమ చేతులకు సంకెళ్లు వేసినట్లు తెలిపారు.

ఆపై విమానంలోకి వచ్చి కూర్చున్నాక తమ కాళ్లు కూడా కట్టేశారని బ్రెజీలియన్లు వివరించారు. విమానంలో ఉండగా.. దాహం వేస్తుందని అడిగితే కనీసం గుక్కెడు మంచినీళ్లు కూడా అందించకుండా తమను ఇబ్బంది పెట్టారని పేర్కొన్నారు. బాత్రూం వెళ్లాలని చెప్పినా వారు పట్టించుకోకుండా తమను అలాగే ఉంచారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాగేందుకు నీళ్లు లేక బాత్రూంకు వెళ్లలేక అనేక మంది అస్వస్థతకు గురయ్యారని స్పష్టం చేశారు. ముఖ్యంగా యూఎస్ నుంచి ఇదే విమానంలో వచ్చిన ఎడ్గార్ డా సిల్వా మౌరా అనే 31 ఏళ్ల కంప్యూటర్ టెక్నీషియన్ మాట్లాడాతూ.. బహిష్కరణకు ముందే తాను 7 నెలల పాటు అమెరికా నిర్బంధంలో ఉన్నట్లు తెలిపాడు. విమానంలో పలు సాంకేతిక సమస్యల వల్ల ఏసీలు కూడా పని చేయకపోవడంతో.. అనేక మంది మూర్ఛపోయారని వివరించారు.

అలాగే 21 ఏళ్ల లూయిస్ ఆంటోనియా రోడ్రిగ్స్ శాంటోస్ మాట్లాడుతూ.. ఏసీలు నాలుగు గంటలు పని చేయలేదని దీని వల్ల పలువురు శ్వాస తీసుకోవడానికి కూడా చాలా ఇబ్బంది పడ్డారని చెప్పారు. తాము వచ్చిన విమానం ఆగ్నేయ నగరమైన హారిజోంటేలో ల్యాండ్ కావాల్సిందని కానీ సాంకేతిక సమస్యల కారణంగా మనౌస్‌లో ల్యాండ్ చేశారని స్పష్టం చేశారు. అక్రమ వలసదారుల పట్ల అమెరికా వ్యవహరించిన తీరుపై బ్రెజిల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ చర్యలను తీవ్రంగా పరిగణించింది. బ్రెజిలియన్ పౌరుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినట్లేనని స్పష్టం చేసింది. ఇకపై పంపించే వారినైనా చేతులకు సంకెళ్లు లేకుండా.. గౌరవంగా తీసుకు రావాలని వెల్లడించింది. చూడాలి మరి అమెరికా ముమ్ముందు మరేం చేయనుందో.

# ట్రంప్ హెచ్చరికలతో వెనక్కి తగ్గిన కొలంబియా..




అమెరికాలో ఉన్న అక్రమ వలస దారులను ప్రత్యేక సైనిక విమానాల్లో వారి స్వదేశానికి పంపే విషయంలో.. కొలంబియా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అమెరికా నుంచి వచ్చే విమానాలపై నిషేధం కూడా ప్రకటించింది. కానీ ట్రంప్ సుంకాలు పెంచుతామని హెచ్చరించడంతో కొలంబియా వెనక్కి తగ్గింది. అమెరికా పెట్టిన అన్ని నిబంధనలకు ఓకే చెప్పింది. దీంతో అగ్రరాజ్యం సైతం ఆ దేశంపై విధించిన సుంకాలు, ఆంక్షలను ఎత్తివేసింది. ఈ విషయాన్ని నేరుగా యూఎస్ సర్కారే వెల్లడించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి అక్రమ వలదారులపై చర్యలు తీసుకుంటూనే ఉన్నారు. వారందరినీ తిరిగి వారి దేశాలకు పంపించేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారు. ముఖ్యంగా 500 ప్రత్యేక సైనిక విమానాల ద్వారా అక్రమ వలదారులపను వారి స్వేదేశాలకు చేరుస్తున్నారు. అయితే ఈ చర్యలను కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో వ్యతిరేకించి.. యూఎస్ విమానాలపై నిషేధం విధించారు. దీంతో ట్రంప్ సుంకాలు పెంచుతామంటూ హెచ్చరికలు జారీ చేయగా కొలంబియా వెనక్కి తగ్గింది. దీంతో అమెరికా సైతం.. ఆ దేశంపై విధించిన సుంకాలు, ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు వివరించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులను 500 ప్రత్యేక సైనిక విమానాల్లో వారి స్వదేశాలకు పంపేందుకు ట్రంప్ సర్కారు చర్యలు చేపట్టింది. ఇప్పటికే పలువురిని పంపించి వేసింది. ఈ చర్యలపై ప్రపంచ వ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా తమ దేశానికి చెందిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ ప్రత్యేక విమానాల ద్వారా పంపకుండా.. పౌర విమానాల ద్వారా మాత్రమే వారిని తమ దేశానికి పంపించాలంటూ కొలంబియా తెలిపింది. అప్పటి వరకు అమెరికా విమానాలపై నిషేధం విధిస్తున్నట్లు వెల్లడించింది.

గౌరవంగా పంపించేలా నిబంధనలు రూపొందిస్తేనే విమానాలను అనుమతిస్తామంటూ ఆ దేశ అధ్యక్షుడు గుస్తావో పెట్రో తెలిపారు. ఇప్పటికే కొన్ని సైనిక విమానాలను వెనక్కి పంపినట్లు వెల్లడించారు. ఈ విషయం తెలుసుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొలంబియా సర్కారు విమానాలను వెనక్కి పంపడంపై జీర్ణించుకోలేకపోయారు. దీంతో కొలంబియా ఉత్పత్తులపై సుంకాలు 50 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా కొలంబియన్ సర్కారు అధికారుల వీసాలను కూడా వెంటనే రద్దు చేస్తామంటూ వెల్లడించారు. ఇవి కేవలం ప్రారంభ చర్యలు మాత్రమేనంటూ హెచ్చరికలు జారీ చేశారు. దీంతో కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో వెనక్కి తగ్గారు. అగ్రరాజ్యం అమెరికా పెట్టిన ఆంక్షలు, నిబంధనలకు ఓకే చెప్పారు. అమెరికా సైనిక విమానాలను తమ దేశంలోకి రానిస్తామని.. పౌరులను తమ దేశానికి ఆహ్వానిస్తామని ప్రకటించారు. దీనిపై తాజాగా యూఎస్ స్పందించింది. కొలంబియా వెనక్కి తగ్గడంతో.. ఆ దేశంపై విధించిన సుంకాలు, పలు ఆంక్షలను నిలివి వేస్తున్నట్లు ప్రకటించింది. కేవలం కొలంబియా మాత్రమే కాదు ఏ దేశం తమ పౌరులను వెనక్కి తీసుకోకపోయినా.. ఇలాంటి చర్యలే తీసుకుంటామంటూ వెల్లడించింది. ఈ విషయం అర్థం చేసుకుని అన్ని దేశాలు తమకు సహకరించాలని.. అక్రమ వలసదారులను స్వదేశాలకు రప్పించుకోవాలని వివరించింది.



# వయసు పైబడిన వరుణ్ని చూసి.. స్పృహ తప్పిన వధువు..

వయసు పైబడిన వ్యక్తిని ఓ యువతికి ఇచ్చి పెళ్లి చేయబోగా.. తన పక్కన కూర్చున్న వ్యక్తిని చూడగానే ఆ యువతి కేక వేసి పడిపోయిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే ఈ వీడియో నిజంగా జరిగింది కాదు. హ్యూమర్ కోసం తీసిన స్క్రిప్టెడ్ వీడియో.

వివాహం అనేది చాలా పెద్ద ప్రక్రియ. ఫొటోలు చూడటంతో మొదలుపెట్టి.. పెళ్లి చూపులు, ఎంగేజ్‌మెంట్, పెళ్లి, రిసెప్షన్.. ఇలా రోజుల తరబడి ఈ ప్రక్రియ సాగుతుంది. అయితే పాత రోజుల్లో ఈ సుదీర్ఘ ప్రక్రియ ఉండేది కాదు. పెద్దవాళ్లు వెళ్లి పిల్లను లేదా పిల్లాణ్ని చూసుకొని వచ్చి నేరుగా పెళ్లి చేసేవారు. పెళ్లయ్యేంత వరకు తన భర్త ఎలా ఉంటాడో భార్యకు తెలిసేది కాదు. ఇప్పటికీ ముస్లిం సమాజంలో అక్కడక్కడ ఇలాంటి కట్టుబాట్లు కనిపిస్తుంటాయి. ఇలాంటి కట్టుబాట్ల ఆధారంగా తీసిన ఓ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.

"బంగ్లాదేశ్‌లో పెద్దలు కుదిర్చిన పెళ్లిలో.. తాను వివాహం చేసుకున్న వ్యక్తిని చూడగానే యువతి స్పృహతప్పి పడిపోయింది." అనే క్యాప్షన్‌తో ఉన్న ఓ వీడియోను ఇన్‌స్టాగ్రామ్ పేజీలో 2025 జనవరి 25న పోస్టు చేశారు. చాలా మంది అమ్మాయిల విషయంలో ఇది నిజం అని వీడియోపై రాసుకొచ్చారు.

ఈ వీడియో నిజమేనా అని తేల్చడం కోసం సజగ్ టీమ్ వీడియో స్క్రీన్ షాట్ సాయంతో గూగుల్ రివర్స్ ఇమేజ్ సెర్చ్ ద్వారా వెతికింది. జనవరి 18న హెదయత్ ఇస్లాం వ్లాగర్ అనే యూట్యూబ్ ఛానెల్‌లో పోస్టు చేసిన వీడియో కనిపించింది. దానికి వైరల్ వీడియో, ఫన్నీ వీడియో అనే హ్యాష్ ట్యాగ్‌లు జతపరిచారు. వీడియో చివర్లో.. బాగా ఫేమస్ అయిన ఆఫ్రికా బుడ్డోడు నవ్వుతున్న పార్ట్ కనిపించింది. అయితే ఇన్‌స్టాలో కనిపించిన వీడియోలో ఈ పార్ట్ లేదు.

ఎక్స్‌లో సెర్చ్ చేయగా.. ఇంతియాజ్ మహమూద్ అనే యూజర్ పోస్టు చేసిన వీడియో కనిపించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో వాడిన క్యాప్షన్‌నే ఈ వీడియోకు సైతం వాడారు. జనవరి 25న పోస్టు చేసిన ఈ వీడియో 3.7 మిలియన్ల యూజర్లను రీచ్ కాగా.. 18 వేలకుపైగా లైకులొచ్చాయి. దీంతో మరికొందరు యూజర్లు పోస్టు చేసిన వీడియోలను సైతం సజగ్ టీమ్ గుర్తించింది.

అయితే ఈ వీడియోల కింద తప్పుడు సమాచారం అని రీడర్స్ జత చేసిన కంటెక్ట్స్ కనిపించింది. ఓ ఫేస్‌బుక్ లింక్‌ను సైతం జతపరిచారు. అది క్లిక్ చేయగా.. ఫేస్ బుక్ పేజీలో 'భార్య పరిస్థితి ఏంటో అల్లుణ్ని అడగండి' అని బెంగాలీ భాషలో రాసిన క్యాప్షన్‌తో పోస్టు చేసిన వీడియో కనిపించింది. 2024 జులై 26న పోస్టు చేసిన ఈ వీడియో డ్యురేషన్ 3 నిమిషాల 4 సెకన్లు ఉంది. ఫేస్ బుక్ పేజీకి సంబంధించిన సమాచారం చూడగా.. ఇంట్రోలో 'హలో ఫ్రెండ్స్, నేను డెల్వార్.. సౌదీ అరేబియాలో నివసిస్తున్నాను. మేం ఎవరినీ కించపర్చేందుకు వీడియోలు చేయము. కేవలం మన జ్ఞాపకాలను సజీవంగా ఉంచడానికే చేస్తాం.

మేం ఎలాంటి పెళ్లి కార్యక్రమం చేయము. మీకున్న ఫిర్యాదులను మాకు తెలియజేయండి' అంటూ ఈ-మెయిల్ ఐడీ, వాట్సాప్ నంబర్ ఇచ్చారు.

ఇంట్రోలో పేర్కొనట్టుగానే ఈ ఫేస్‌బుక్ పేజీలో పెళ్లికి సంబంధించి రకరకాల స్క్రిప్టెడ్ వీడియోలను పోస్టు చేశారు. దీన్ని బట్టి వైరల్ అవుతోన్న వీడియో స్క్రిప్టెడ్ అని సజగ్ టీమ్ నిర్ధారణకు వచ్చింది.

# డ్రై ఫ్రూట్స్ తింటే..







ఈ రోజుల్లో అధిక బరువు కారణంగా ఇబ్బంది పడేవారి సంఖ్య పెరుగుతోంది. చాలా మంది బరువు తగ్గడానికి.. కఠిన ఆహార నియమాలు పాటిస్తూ ఉంటారు. కొందరు తినడం మానేసి కడుపు కాల్చుకుంటుంటే.. మరికొందరు రుచి లేని ఆహారం తింటూ ఇబ్బంది పడుతుంటారు. కడుపు కాల్చుకోకుండా, టేస్టీ ఫుడ్ తింటూ కూడా బరువును తగ్గించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఆ కోవకు చెందినవే డ్రై ఫ్రూట్స్. బరువును తగ్గించడానికి, కంట్రోల్‌లో ఉంచడానికి డ్రై ఫూట్స్ తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. డ్రై ఫూట్స్‌లోని మినరల్స్, విటమిన్స్, మంచి కొవ్వులు.. బరువును తగ్గించడానికి సహాయపడతాయి.

బరువు ఎలా తగ్గిస్తాయి.. మన డైట్‌లో డ్రై ఫ్రూట్స్ చేర్చుకుంటే.. మెటబాలిక్ రేట్ మెరుగుపడుతుంది. వీటినిలోని మినరల్స్, ఎంజైమ్స్, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి.. ఇవన్నీ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ అధిక జీవక్రియ రేటుకు దారితీస్తుంది, ఫలితంగా శరీరంలో వేడి ఉత్పత్తి పెరిగి.. శక్తి వ్యయం పెరుగుతుంది. డ్రైఫ్రూట్స్ మన ఆహారంలో చేర్చుకుంటే.. ఎక్కువ సేపు కడుపును నిండుగా ఉంచుతాయి. వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది మీ కడుపును ఎక్కువ సేపు నిండుగా ఉంచుతుంది, అతిగా తినకుండా నిరోధిస్తుంది. డ్రై ఫ్రూట్స్ శరీరంలోని కొవ్వుగా నిల్వ ఉన్న కేలరీల సంఖ్యను తగ్గించడానికి తోడ్పడతాయి. మీరు బరువు తగ్గాలనుకుంటే.. ఏ డ్రైఫ్రూట్స్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

ఎండుద్రాక్ష.. ఎండుద్రాక్ష తరచు మీ ఆహారంలో చేర్చుకుంటే.. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. నానబెట్టిన ఎండుద్రాక్షలు తీసుకుంటే.. ఇంకా ప్రభావవంతంగా పని చేస్తాయని అంటున్నారు. ఇవి స్వీట్ క్రేవింగ్స్‌ను తగ్గిస్తాయి, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. ఎండుద్రాక్షలో సోడియం తక్కువగా ఉంటుంది. అయోడిన్, ఫైబర్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి బరువును కంట్రోల్‌లో ఉంచడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. డ్రై అంజీర్‌లో ఫైబ్ కంటెంట్ అధికంగా ఉంటుంది. ఇది కడుపును ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది, జీర్ణక్రియకు సహాయపడుతుంది.తద్వారా చిరుతిండ్లు ఎక్కువగా తినకుండా నిరోధిస్తుంది. అంజీర్‌లోని పోషకాలు..జీవక్రియ రేటును ప్రోత్సహిస్తాయి. వీటిలో సమృద్ధిగా ఉండే.. ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ వ్యాయామం చేసే సమయంలో ఎక్కువ కేలరీలను బర్న్ చేయడానికి తోడ్పడతాయి. వీటిలోని ఫైబర్, పొటాషియం.. హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, శరీరంలో నీటి నిలుపుదలను తగ్గిస్తాయి. తాజా పండ్ల కంటే క్యాలరీలు తక్కువగా ఉంటాయి.

బాదం.. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. ఆరోగ్యాన్నిచ్చే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ ఉండదు. విటమిన్-ఇ శాతం ఎక్కువే. ఇవన్నీ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బాదంలోని మెగ్నీషియం రక్తంలోని చక్కెరల్ని అదుపు చేస్తుంది. తద్వారా ఆహారం ఎక్కువగా తినాలన్న కోరిక తగ్గుతుంది. ఖర్జూరంలో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఫైబర్ మిమ్మల్ని ఎక్కువ కాలం నిండుగా ఉంచుతుంది. మీరు అతిగా తినకుండా నిరోధిస్తుంది. ఖర్జూరంలోని విటమిన్ శక్తిని పెంచుతుంది. ప్రొటీన్లు, క్యాల్షియం, ఇనుము, పొటాషియం, మెగ్నీషియం, కాపర్.. ఎ, బి1, బి2.. వంటి విటమిన్లు, ఫ్రక్టోజ్, సెల్యులోజ్, ఫైబర్, ఎలక్ట్రోలైట్స్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి.



# మైదా, వరి పిండి బదులు..!






మనం ఇంట్లో ఎక్కువగా వరి పిండి, గోధుమ పిండి, మైదా ఎక్కువగా వాడుతుంటాం. చపాతీ, దోశలు, పిండి వంటలు చేయడానికి ఎక్కువగా పిండ్లే ఎక్కువగా వాడుతుంటారు. ఇక మైదాతో బిస్కెట్లు, బ్రెడ్లు, పఫ్‌లు, రోల్స్, నూడుల్స్, మంచూరియా ఇలా ఏది చూసినా అదే. మైదాలాంటి రిఫైండ్ పిండితో చేసిన పదార్థాలు దీర్ఘకాలిక వ్యాధులకు కారణవుతాయి. దీని వల్ల జీర్ణవ్యవస్థ దెబ్బతినడమే కాక గుండె సంబంధిత జబ్బులు, క్యాన్సర్ తదితర ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అంతేకాదు.. వరి, గోధుమ పిండిని మితంగానే తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. పోషకాల కంటెంట్, ఫైబర్ అధికంగా ఉండే.. పిండిని మన ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ పోషకాలు, గ్లూటెన్ ఫ్రీ , ఫైబర్ ఉండే తృణధాన్యాల పిండ్లు మన ఆహారంలో చేర్చుకోవాలని అంటున్నారు. శనగపిండి... శనగలు ప్రొటీన్ స్టోర్ హౌస్. అంతేకాదు వీటిలో ఎ,సి,బి6,ఫోలేట్,నియాసిన్, థైమీన్,మాంగనీస్, ఫాస్పరస్, ఐరన్, కాపర్ లాంటి విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఇది గ్లూటెన్ ఫ్రీ, బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతుంది. ఇందులో ఉండే ఫైబర్‌తో మలబద్ధకం సమస్య రాదు. పొట్టలోని బ్యాక్టీరియాను ఆరోగ్యంగా ఉంచుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. గుండె జబ్బులు రాకుండా చూడటమే కాదు.. బీపీని అదుపులో ఉంచుతుంది. మీరు వరి, మైదాకు బదులుగా శనగపిండిని వాడొచ్చు. క్వినోవా పిండిలో మన శరీరానికి కావాల్సిన తొమ్మిది రకాల అమైనో యాసిడ్స్ ఉంటాయి. వీటితో పాటు ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది. వీటితో పాటు మెగ్నీషియం, కాపర్ వంటి మినరల్స్ ఉంటాయి. ఇవి ఎముక ఆరోగ్యానికి, జీవక్రియల పనితీరును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పైగా ఇందులో గ్లూటెన్ ఉండదు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయి. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. ఓట్స్‌లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, కార్బోహైడ్రేట్స్ ఎక్కువ. ఇవి త్వరగా అరగవు. దీంతో ఎక్కువ సమయం ఆకలనిపించదు. దీంతో త్వరగా బరువు తగ్గుతారు. మైదా, వరి పిండికి బదులుగా ఇది మీ ఆహారంలో చేర్చుకుంటే.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బ్రౌన్ రైస్ పిండి గ్లూటెన్ ఫ్రీ. దీనిలో మెగ్నీషియం, ఫాస్పరస్ విటమిన్ బి వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇది జీర్ణక్రియలో సహాయపడుతుంది. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. బాదం పిండిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, విటమిన్ ఇ పుష్కలంగా ఉంటాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది, బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. కొబ్బరి పిండిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుంది.

# ఈ టీ తాగితే షుగర్ కంట్రోల్ అవుతుందట..








చాలా మందికి ఉదయాన్నే టీ, కాఫీ తాగే అలవాటు ఉంటుంది. అయితే, ఈ టీల కంటే కొన్ని టీలు తాగడం వల్ల హెల్త్ చాలా బావుంటుంది. అదే బ్లాక్ టీ. మరి బ్లాక్ టీ తాగడం వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకోండి. రెగ్యులర్ టీ, కాఫీల బదులు ఈ టీ తాగితే షుగర్ కంట్రోల్ అవుతుందట.. టీ లేనిదే చాలా మందికి గడవదు. కానీ, ఉదయాన్నే తాగితే జీర్ణ సమస్యలు వంటివి వస్తాయి. మరి అలా కాకుండా టీ తాగినా ఎలాంటి సమస్యలు రావొద్దొంటే హెల్దీ టీలకి షిఫ్ట్ అవ్వాల్సిందే. అందులో డార్క్ టీ కూడా ఒకటి. ఈ టీ తాగితే బ్లడ్ షుగర్, డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. పూర్తి వివరాలు తెలుసుకోండి. బ్లాక్ టీ.. బ్లాక్ టీ అనేది ఆక్సీకరణ చెందిన ఆకులతో తయారైన టీ. ఇది చైనాకి చెందిన ట్రీ. బ్లాక్ టీ ఆక్సీకరణ చేసిన టీ. గ్రీన్ అలా కాదు. దీనిని ఆక్సీకరణ కాని టీ. రెగ్యులర్‌గా ఈ టీ తాగితే ప్రీ డయాబెటిస్ వచ్చే ప్రమాదం 53 శాతం తక్కువగా ఉందని, అదే విధంగా టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం 47 శాతం తగ్గిందని పరిశోధకులు చెబుతున్నారు. దీనికి వయస్సు, లింగం, జాతి, బాడీమాస్ ఇండెక్స్ వంటి వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్నారు. అయితే, మీరు టీ తాగినప్పుడు అందులో చక్కెర, తేనె వంటి వంటి ఎలాంటి స్వీటెనర్స్ వాడొద్దు. పరిశోధనల్లో.. కొన్ని అధ్యయనాల్లో పాల్గొన్న 1,923 మందికి 436 మందికి డయాబెటిస్ ఉంది. 352 మందికి ప్రీడయాబెటిస్ ఉంది. 1, 135మందికి సాధారణ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఉన్నాయి. టీ తాగడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గినట్లుగా గుర్తించారు.

షుగర్ తగ్గడం.. అధ్యయనాల ప్రకారం డార్క్ టీ తాగితే డయాబెటిస్ ప్రమాదం తగ్గడం, ఇన్సులిన్ నిరోధకత పెరగడం జరుగుతుంది. కాబట్టి, మీ రక్తంలో చక్కెర కంట్రోల్ అవుతుంది. రెండోది మీ మూత్రంలో గ్లూకోజ్ విసర్జనని పెంచుతుంది. దీంతో షుగర్ కంట్రోల్ అవుతుంది. రోజూ డార్క్ టీ.. రోజూ ఈ టీ తాగితే మాత్రమం సరిపోదు. మీరు మరి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రాసెస్డ్ ఫుడ్స్ తగ్గించుకోవాలి. వీటిలో కొవ్వు, చక్కెర, ఉప్పు ఎక్కువగా ఉంటాయి. అందుకే వాటిని తగ్గించి వాటి బదులు తాజా కూరగాయలు, పండ్లు తీసుకోండి. ఇందులో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ కాంపౌండ్స్ ఎక్కువగా ఉండడంతో షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతుంది. నీరు ఎక్కువగా తాగాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటే షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతుంది.

# ఈజీగా బరువు తగ్గుతారు..


అధిక బరువు అనేది లైఫ్‌స్టైల్ సరిగ్గా లేకపోవడంతో వస్తుంది. దీని వల్ల ఎన్నో సమస్యలు వస్తాయి. కొలెస్ట్రాల్ పెరగడం, హైబీపి, పక్షవాతం, గుండెపోటు వంటి వ్యాధులు వస్తాయి. చాలా మంది బరువు తగ్గడంపై శ్రద్ధ చూపరు. ఊబకాయాన్ని సీరియస్‌గా తీసుకోరు. కానీ, ఇది అనేక సమస్యలకి కారణం. కాబట్టి, బరువు తగ్గాలి. అది ఈజీగా ఎలానో తెలుసుకోండి.

మూడు వారాల్లోనే.. ఆయుర్వేద నిపుణుడు డా. దీక్షా భావ్‌సర్ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని వెయిట్‌లాస్ రెసిపీస్ గురించి చెబుతున్నారు. మీరు ఈ ఆయుర్వేద బరువు తగ్గించే టిప్స్ ఫాలో అయితే, కేవలం 3 వారాల్లో బరువు తగ్గొచ్చు. ఆయుర్వేద నిపుణుల ప్రకారం బరువు తగ్గడాన్ని ఈజీగా చేయడంలో అల్లం నీరు హెల్ప్ చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి కొవ్వుని కరిగించి కార్బోహైడ్రేట్స్ జీర్ణం చేయడానికి, ఇన్సులిన్ ఉపయోగించే శరీర సామర్థ్యాన్ని ఎఫెక్ట్ చేస్తుంది. కాబట్టి, వెయిట్ లాస్ మేనేజ్‌మెంట్‌కి హెల్ప్ చేస్తుంది. సూర్యనమస్కారం.. సూర్య నమస్కార్ అనేది 12 విభిన్న యోగా భంగిమల పూర్తి చక్రం. ఇది ఎన్నో లాభాలని అందిస్తుంది. సూర్య నమస్కారం బరువు తగ్గడానికి కూడా హెల్ప్ చేస్తుంది. ఒక్కసారి సూర్య నమస్కారం సరిగ్గా చేస్తే 13.90 కేలరీలు బర్న్ అవుతాయి. కాబట్టి, రెగ్యులర్‌గా 12 సార్ల చేయాలని నిపుణులు చెబుతున్నారు. కపాలభాతి.. ప్రాణాయామం బరువు తగ్గడానికి మంచిది. ఇది నేరగా మన శరీర జీవక్రియ రేటు, ప్రేగు ఆరోగ్యం, జీవక్రియకి సంబంధించిన సమస్యలు దూరం చేసేందుకు రెగ్యులర్‌గా 10 నుంచి 15 నిమిషాల పాటు ఈ ప్రాణాయామాన్ని చేస్తే త్వరగా రిజల్ట్ ఉంటుంది. వాకింగ్.. ఉదయం, సాయంత్రం 40 నుంచి 50 నిమిషాల పాటు నడవడం వల్ల అధికబరువు తగ్గుతారు. ఎందుకంటే ఇది కేలరీలను బర్న్ చేయడానికి హెల్ప్ చేస్తుంది. రెగ్యులర్‌గా నడిస్తే పొట్టలోని కొవ్వు కరిగిపోతుంది. నిపుణులు ప్రకారం.. బరువు తగ్గడంలో డైట్ కూడా కీ రోల్ పోషిస్తుంది. మరీ ముఖ్యంగా సూర్యోదయం తర్వాత, సూర్యాస్తమయానికి ముందే తినడం వల్ల త్వరగా బరువు తగ్గుతారు. దీనిని ఇంటర్మీటెంట్ ఫాస్టింగ్ అనొచ్చు. అంటే ఉదయం 9 స్టార్ట్ చేస్తే 5 ముగించడం, 10కి తింటే 6కి లాస్ట్ మీల్, 7 అయితే, 11కి లాస్ట్ మీల్ ఉండాలి. ఇలా కొన్ని టిప్స్ పాటించడం వల్ల త్వరగా బరువు తగ్గుతారు.

# చెమట పడుతుందా..



చాలా మందికి ఏ కాలమైనా సరే చేతలు, కాళ్ళల్లో చెమట ఎక్కువగా పడుతుంది. ఇది సమస్యలా కనిపిస్తుంది. దీని వల్ల ఏ వస్తువులు పట్టుకున్నా కూడా ఇబ్బందిగా ఉంటుంది. అందుకే ఈ సమస్యని తగ్గించేందుకు ఎలాంటి టిప్స్ పాటించాలో చూద్దాం. సాధారణంగా ఎక్కువగా పరుగెత్తినా, నడిచినా, కష్టమైన బరువు మోసినా చెమటలు వస్తుంటాయి. కానీ, మరికొంతమందికి ఏం చేయకపోయినా అరచేతులు, పాదాలకు చెమటలు వస్తాయి. అలాంటి వారు బూట్లు, చెప్పులు వేసుకున్నా జారుతుంటాయి. దీని వల్ల చాలా ఇబ్బందిగా ఉంటుంది. దీనికోసం కొన్ని టిప్స్ ఫాలో అయిపోవచ్చు. అవేంటో ఇప్పుడు చూద్దాం. ముందుగా మీరు చేతులు, కాళ్ళని శుభ్రంగా క్లీన్ చేయాలి. ఇందుకోసం ఎక్కువగా హార్డ్ స్మెల్ వచ్చే సోప్స్ కాకుండా మైల్డ్ సోప్స్ వాడొచ్చు. దీని వల్ల చాలా వరకూ సమస్య తగ్గుతుంది. యాంటీ పెర్స్పిరెంట్స్.. ఇవి మెడికల్ షాపుల్లో దొరుకుతాయి. ఇవి పాదాలు, చేతుల కోసమే తయారైన ఓ లిక్విడ్. దీనికి అల్యూమినియం క్లోరైడ్ చేతులు, కాళ్ళలో చెమట ఉత్పత్తిని తగ్గిస్తుంది. ఇక కాళ్ళకి చెమట వచ్చే వారు గట్టిగా ఉండే షూ వేసుకోవడం మంచిది కాదు. వదులుగా ఉండేవాటిని తీసుకోవాలి. తేలికైన పదార్థాలతో తయారైన షూ వేసుకోవాలి. అరికాళ్ళలో చెమట వచ్చే వారు సాక్స్ ఎంచుకునేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. నీటిని పీల్చుకునే మృదువుగా కాటన్ సాక్స్‌లు వాడడం మంచిది. ఇది అదనపు చెమటను గ్రహిస్తుంది. చేతులు, కాళ్ళ నుండి అదనపు చెమటను పీల్చడానికి టాల్కమ్ పౌడర్ వాడొచ్చు. వీటితో పాటు మొక్కజొన్న పిండిని కూడా వాడొచ్చు. దీని వల్ల అదనపు తేమ తగ్గుతుంది. చేతులు, కాళ్ళు ఎక్కువగా చెమట పట్టే సమస్య ఉన్నవారు బ్లాక్ టీ వాడొచ్చు. బ్లాక్ టీ డికాషన్‌లో అరచేతులు, అరికాళ్ళని 20, 30 నిమిషాలు ఉంచండి. ఇందులో అస్ట్రింజెంట్ లక్షణాలు అరచేతులు, పాదాల్లో అధిక చెమటని తగ్గిస్తాయి. యాపిల్ సైడర్ వెనిగర్ నీటిలో మిక్స్ చేసి అందులో చేతులు, కాళ్ళు 15 నిమషాల పాటు ఉంచండి. తర్వాత క్లీన్ చేయండి.

# ఏ బిందీ పెట్టుకుంటే మంచిదంటే..




బొట్టు.. ఇంతకుముందు కాలంలో అయితే కుంకుమ పెట్టుకునే వారు. కాలం మారేకొద్దీ ఇది ఫుల్ ట్రెండీగా మారిపోయింది. ఇందులోనే ముఖాకృతిని బట్టి ఎలాంటి స్టిక్కర్స్ ఎంచుకోవాలో ఇలా తెలుసుకోండి. వీటి వల్ల మీ ఫేస్ షేప్‌ని బట్టి చక్కని బిందీని ఎంచుకోవచ్చు. బొట్టు.. ముఖానికి అందాన్నివ్వడంలో ఈ బొట్టు కీ రోల్ పోషిస్తుంది. నేడు మార్కెట్‌లో ఎన్నో రకాల, రంగుల ఆకారాల బిందీలు దొరుకుతున్నాయి. వీటన్నింటిని మీరు కూడా స్టైల్ చేయాలనుకుంటున్నారా. ఇక్కడ కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. మీ ఫేస్ షేప్‌ని బట్టి చక్కని బిందీని ఎంచుకోవాలి. అప్పుడే మంచి లుక్ వస్తుంది. మరి ఆ టిప్స్ ఏంటో చూద్దాం. మీ ఫేస్ షేప్ గుండ్రంగా ఉంది. కానీ, మీరు అలాంటి గుండ్రంగా ఉండేవాటిని ఎంచుకోవద్దు. మీరు చక్కగా పొడుగ్గా ఉండే కొన్ని బిందీలు ఎంచుకోవచ్చు. దీని వల్ల మీ లుక్ ఎలివేట్ అవుతుంది. చూడ్డానికి నీట్‌గా కనిపిస్తుంది. హార్ట్ షేప్.. ఈ ఫేస్ షేప్ ఉన్నవారి నుదురు, గడ్డం చదునుగా ఉంటుంది. కాబట్టి, వీరు కూడా గుండ్రంగా ఉండే వాటిని ఎంచుకుంటే నుదురు మరీ పెద్దగా అనిపిస్తుంది. కాబట్టి, చిన్న గుండ్రంగా ఉండే బిందీలు పెట్టుకోవాలి. డైమండ్ షేప్.. వీరికి నుదురు చిన్నగా ఉంటుంది. గడ్డం, ముఖాకృతి చక్కగా ఉంటుంది. వీరు మరీ ఎక్కువగా డిజైన్స్ ఉండేవాటి కాకుండా సింపుల్‌గా ఉండే బిందీలు పెట్టుకోవడం మంచిది.. ఓవల్ షేప్.. ఓవల్ షేప్ ఉన్నవారికి నుదురు, గడ్డం ఉండేవారికి పొడుగ్గా ఉండే బిందీల కంటే గుండ్రంగా ఉండే ఎలాంటి బిందీలైనా ఎంచుకోవచ్చు. వీరికి ఇవి సరిగ్గా సరిపోతాయి. చతురస్రాకారంగా.. చతురస్రాకారం ఫేస్ షేప్ ఉన్నవారు కూడా అన్ని డిజైన్స్ కాకుండా మంచి హైలైట్‌గా ఉండే గుండ్రని, చంద్రుని ఆకారంలో ఉన్న బిందీలు పెట్టుకోవచ్చు. దీని వల్ల మీ ముఖం చూడ్డానికి చక్కగా కనిపిస్తుంది. కొన్ని గుర్తుంచుకోవాలి.. అయితే, మ్యాచింగ్ బిందీ పెట్టుకోవడం అనేది ఇంతకు ముందు ఫ్యాషన్. ఇప్పుడు కాంట్రాస్ట్ కూడా పెట్టుకోవచ్చు. మీరు వేసుకునే డ్రెస్‌లో ఏదైనా చిన్న మ్యాచింగ్ ఉన్న కలర్ బిందీ పెట్టుకోండి. దీంతో మీ బిందీ ఎలివేట్ అవుతుంది. కాబట్టి, ఇలాంటి కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అదే విధంగా మీరు ఎప్పుడు ఒకేలా కాకుండా కొన్ని ట్రై చేస్తుండాలి. దీంతో మీకే అర్థమవుతుంది. మీకు ఎలాంటి డిజైన్స్ నచ్చుతాయో. అదే విధంగా బిందీలను కొనేటప్పుడు మంచి బ్రాండ్‌వి కొనాలి. దీంతో ఎక్కువసేపు అవి ఉంటాయి. కొన్ని బిందీలు త్వరగా ఊడిపోతుంటాయి. అలా కాకుండా ఉండాలంటే పౌడర్ రాయాలి. టాల్కమ్ పౌడర్, కాంపాక్ట్ పౌడర్ వంటివి రాయాలి. ఆ తర్వాత బిందీ పెట్టాలి. అప్పుడు ఆ బిందీ ఎక్కువసేపు ఉంటుంది.

# కొబ్బరినూనెతో..!

కొబ్బరి నూనెను కేశ సంరక్షణకు ఎక్కువగా వాడుతుంటాం. చాలా ప్రాంతాల్లో దీన్ని వంటకు కూడా వాడుతుంటారు. కొబ్బరినూనె మన డైట్?లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. కొబ్బరి నూనె మన నోటి పరిశుభ్రతను కాపాడుకోవడానికీ మీకు తెలుసా..? కొబ్బరి నూనెలో యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ నోటి ఆరోగ్యాన్ని కాపాడటానికి తోడ్పడతాయి. దంత క్షయాన్ని నివారించవచ్చు.. కొబ్బరి నూనె స్ట్రెప్టోకోకస్ మ్యూటాన్స్ వంటి నోటి బ్యాక్టీరియాను నాశనం చేయడానికి సహాయపడుతుంది. స్ట్రెప్టోకోకస్ మ్యూటాన్స్ దంత క్షయానికి, కావిటీస్‌కు ఇది ప్రధాన కారణం. నోటి దుర్వాసన తగ్గిస్తుంది.. కొబ్బరి నూనెలో లారిక్ యాసిడ్ ఉంటుంది, దీనిలో యాంటీమైక్రోబయల్ గుణాలు ఉంటాయి. ఈ సంతృప్త కొవ్వు హెలికోబాక్టర్ పైలోరీ, హెలిటోసిస్ (దుర్వాసన)కి దోహదపడే బ్యాక్టీరియా వృద్ధిని నిరోధించడానికి తోడ్పడుతుంది.చిగురువాపుకు చికిత్స చేస్తుంది..కొబ్బరి నూనె చిగుళ్ల వ్యాధి, చిగుళ్లలో మంట, చికాకు కలిగించే చిగుళ్ల వ్యాధికి చికిత్స చేస్తుంది. చిగుళ్ల వాపు కారణంగా, దంత నష్టం జరిగే అవకాశం ఉంది. టూత్ సెన్సిటివిటీని తగ్గిస్తుంది.. కొబ్బరి నూనెలోని ఫ్యాటీ యాసిడ్స్‌లో యాంటీమైక్రోబయ ల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇవి నోటిలోని బ్యాక్టీరియాను తొలగిస్తాయి, ఫలకం ఏర్పడకుండా నిరోధిస్తాయి. కొబ్బరి నూనె.. పళ్ల సెన్సిటివిటీని కూడా తగ్గిస్తుంది. కొబ్బరి నూనెను ఉపయోగించడం వల్ల చిగుళ్లు, దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి.






# రణబీర్, జాన్వీ బెస్ట్ ఛాయిస్..

సినీ తారలు వ్యాపార ప్రకటనల్లోనూ నటిస్తూ రెండు చేతులా సంపాదిస్తుంటారు. అయితే కొందరు హీరో హీరోయిన్లు మాత్రం బ్రాండ్ ఎండార్స్మెంట్స్ చేయడానికి కొన్ని షరతులు పెట్టుకుంటారు. డబ్బుల కోసం ఏది పడితే అది ప్రమోట్ చేయడానికి ఇష్టపడరు. మద్యం, పొగాకు ఉత్పత్తులకు ప్రచారం చేయరు. అలానే మరికొందరు సెలబ్రిటీలు కండోమ్స్ ప్రకటనల్లో నటించడానికి వెనకడుగు వేస్తుంటారు. కాకపోతే సేఫ్టీ గురించి జనాలకు తెలియజేయడంలో తప్పు లేదని భావించే స్టార్స్ కూడా ఉన్నారు. అయితే రణబీర్ కపూర్, జాన్వీ కపూర్ కండోమ్ యాడ్‌కు బెస్ట్ ఛాయిస్ అని ఓ ప్రముఖ వ్యాపారవేత్త అంటున్నారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో అనేకమంది హీరో హీరోయిన్లు ఓవైపు సినిమాలు చేస్తూనే, మరోవైపు బ్రాండ్ ఎండార్స్మెంట్స్ ద్వారా సంపాదిస్తుంటారు. తమ క్రేజ్, స్టార్ డమ్ ను క్యాష్ చేసుకుంటూ వివిధ బ్రాండ్స్ కు అంబాసిడర్లుగా వ్యవహరిస్తుంటారు. ఇందుకుగాను భారీగానే రెమ్యునరేషన్ తీసుకుంటారు. ఈ క్రమంలో కొందరు సెలబ్రిటీలు కండోమ్ కంపెనీలకు కూడా ప్రచారకర్తలుగా ఉన్నారు. కార్తీక్ ఆర్యన్ దగ్గర నుంచి సన్నీ లియోన్ వరకూ పలువురు సినీ తారలు కండోమ్ బ్రాండ్లను ప్రమోట్ చేస్తున్నారు. అయితే కండోమ్‌లను ప్రమోట్ చేయడానికి బాలీవుడ్ స్టార్స్ రణబీర్ కపూర్, జాన్వీ కపూర్ బెస్ట్ ఛాయిస్ అంటూ ఓ ప్రముఖ వ్యాపారవేత్త చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.

మ్యాన్‌కైండ్ ఫార్మా మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ జునేజా రీసెంట్ గా ఓ పాడ్ కాస్ట్ లో.. ఒక బ్రాండ్ కు సరైన ప్రచారకర్తను ఎంపిక చేయడం ఎంత అవసరం అనే దానిపై మాట్లాడారు. ఈ సందర్భంగా మ్యాన్‌ఫోర్స్ కండోమ్స్ కు ప్రచారం చేయడానికి మేల్ యాక్టర్స్ లో రణబీర్ కపూర్, ఫీమేల్ యాక్టర్స్ లో జాన్వీ కపూర్ బెస్ట్ ఛాయిస్ అని ఆయన అభిప్రాయపడ్డారు. తమ కంపెనీ ఉత్పత్తులు ఆరోగ్యకరమైన శృంగారం గురించి అవగాహన కల్పించాలని కోరుకుంటున్నాయని.. రణబీర్, జాన్వీ, కార్తీక్ ఆర్యన్ లాంటి పాపులర్ సెలబ్రిటీలైతే పాజిటివ్ గా జనాలతో కనెక్ట్ అవడానికి అవకాశం కలుగుతుందని రాజీవ్ తెలిపారు.

మ్యాన్‌ఫోర్స్ కోసం ఇప్పటికే రణబీర్ కపూర్, జాన్వీ కపూర్ లను కూడా సంప్రదించామని, కానీ కండోమ్స్ ను ప్రమోట్ చేయడానికి వారిద్దరూ అంగీకరించలేదనే విషయాన్ని జునేజా వెల్లడించారు. గతంలో మ్యాన్‌ఫోర్స్ కండోమ్స్ కు శృంగార తార సన్నీ లియోన్ బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించారు. 'బిగ్ బాస్'తో సన్నీకి ఫుల్ పాపులారిటీ రావడంతో తమ ప్రోడక్ట్స్ ని ప్రమోట్ చేయడానికి అగ్రిమెంట్ చేసుకున్నారు. అయితే 2023 నుంచి ఆమె స్థానంలోకి కార్తీక్ ఆర్యన్ ను తీసుకొచ్చారు. కండోమ్ లకు ప్రచారకర్తగా వ్యవహరించడంపై కార్తీక్ ఆర్యన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సేఫ్టీ, పాన్ మసాలాలలో ఏది ఎన్నుకోవాలనే ప్రశ్న వచ్చినప్పుడు సేఫ్టీ ముఖ్యం కాబట్టి నేను దాన్నే ఎంపిక చేసుకున్నానని తెలిపారు.

# ఆ హీరోల సరసన చేరుతాడా?



టాలీవుడ్ హీరోలంతా ఇప్పుడు పాన్ ఇండియా ఇమేజ్ కోసం ట్రై చేస్తున్నారు. స్టార్ హీరోల దగ్గర నుంచి యువ కథానాయకుల వరకూ అందరూ బాలీవుడ్ లో సత్తా చాటాలని భావిస్తున్నారు. ఇప్పటికే ప్రభాస్, అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ లాంటి తెలుగు స్టార్స్ హిందీలో తమకంటూ సొంతంగా మార్కెట్ క్రియేట్ చేసుకున్నారు. విజయ్ దేవరకొండ, నాని, రామ్ పోతినేని, నిఖిల్ సిద్దార్థ్, వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్ లాంటి టైర్-2 హీరోలు కూడా ఇప్పుడు తమ సినిమాలను ఇతర భాషల్లోనూ విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు అక్కినేని నాగచైతన్య కూడా 'తండేల్' మూవీతో పాన్ ఇండియా మీద దృష్టి సారిస్తున్నారు.

నాగచైతన్య హీరోగా చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ 'తండేల్'. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని ఫిబ్రవరి 7వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమైంది. ఈ చిత్రాన్ని తెలుగుతో పాటుగా తమిళ, హిందీ భాషల్లోనూ విడుదల చేస్తున్నారు. దీనికి తగ్గట్టుగానే చెన్నై, ముంబై నగరాల్లోనూ ప్రమోషనల్ ఈవెంట్స్ నిర్వహిస్తున్నారు. నార్త్ ప్రమోషన్స్ లో భాగంగా శుక్రవారం చిత్ర బృందం ముంబయిలో హిందీ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించింది. బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీంతో ఇప్పుడు బాలీవుడ్ సర్కిల్స్ లోనూ చైతూ సినిమా గురించి చర్చలు జరుగుతున్నాయి.

నిజానికి రెండున్నరేళ్ల క్రితమే హిందీ చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టారు నాగ చైతన్య. అమీర్ ఖాన్ హీరోగా నటించిన 'లాల్ సింగ్ చద్దా' సినిమాలో కీలక పాత్రలో నటించారు. ఆమీర్ స్నేహితుడిగా ఆయన పోషించిన బాలరాజు పాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చింది. కానీ మూవీ ఫ్లాప్ అవ్వడంతో చైతూ గురించి బాలీవుడ్ లో పెద్దగా డిస్కషన్ జరగలేదు. అయితే అమెజాన్ ప్రైమ్ వేదికగా వచ్చిన 'దూత' వెబ్ సిరీస్ అతనికి మంచి పేరు తెచ్చిపెట్టింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు 'తండేల్' చిత్రంతో తన అదృష్టాన్ని పరీక్షించుకోడానికి రెడీ అయ్యారు. హిందీ డెబ్యూ నిరాశ పరిచినా, ఈసారి తప్పకుండా సక్సెస్ దక్కుతుందని నమ్మకంగా ఉన్నారు.

'తండేల్' మూవీలో నాగచైతన్యకు జోడీగా సాయి పల్లవి నటిస్తోంది. 'లవ్ స్టోరీ' తర్వాత వీరిద్దరి కాంబినేషన్ లో రూపొందిన చిత్రమిది. ఇటీవల 'అమరన్'తో హిట్టు కొట్టిన సాయి పల్లవి.. ప్రస్తుతం హిందీలో రామాయణం సినిమా చేస్తోంది. 'ఏక్ దిన్' అనే మరో చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పుడు చైతూ సినిమాకి ఆమె క్రేజ్ ప్లస్ అవుతుంది. మరోవైపు డైరెక్టర్ చందూ మొండేటికి బాలీవుడ్ లో గుర్తింపు ఉంది. ఆయన చివరి సినిమా 'కార్తికేయ 2' హిందీ ఆడియన్స్ ని విపరీతంగా ఆకట్టుకుంది. కొందరు బిగ్ స్టార్స్ కూడా అతనితో వర్క్ చేయడానికి ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. సో ఆ అంశాలన్నీ ఇప్పుడు తండేల్ సినిమాకి కలిసొచ్చే అవకాశం ఉంది. ఇప్పటికైతే ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ క్రియేట్ చేసింది. మరి ఈ చిత్రం చైతన్యకు ఎలాంటి పాన్ ఇండియా విజయాన్ని అందిస్తుందో చూడాలి.

# పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ వింత కోరిక..



పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ తాజాగా హరీష్ శంకర్‌కు ఓ రిక్వెస్ట్‌ను పంపారు. ఎప్పుడూ ఈ పొలిటికల్ క్యాస్టూమ్‌లో చూసి బోర్ కొడుతోందని, కాస్త కలర్ ఫుడ్ క్యాస్టూమ్‌లో చూపించి అంటూ హరీష్ శంకర్‌కు ట్యాగ్ చేశారు. గబ్బర్ సింగ్ స్టైల్లో చాలా కొత్తగా కలర్ ఫుల్‌గా చూపించు అని అడిగేశారు. ఇక దీనికి హరీష్ శంకర్ సైతం స్పందించాడు. హహహ అంటూ నవ్వుతూ సరే అని అనేశాడు.

పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాజకీయాలతోనే బిజీగా ఉన్నారు. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ తన పనుల్లో తల మునకలై ఉంటున్నారు. ఇలాంటి బిజీ టైంలోనూ పవన్ కళ్యాణ్ కాస్త వీలు చూసుకుని డేట్లు ఇస్తున్నాడు. అసలు తాను ఇచ్చిన డేట్లను మేకర్లు సరిగ్గా వాడుకోలేకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని పవన్ కళ్యాణ్ చెప్పిన సంగతి తెలిసిందే. మరీ ముఖ్యంగా ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా విషయంలో అయితే పలు మార్లు మార్పులు చేర్పులు జరిగాయన్న విషయాన్ని పవన్ కళ్యాణ్ కూడా చెప్పేశాడు.

హరీష్ శంకర్ సొంతంగా ఓ కథను రాసుకున్నాడు. ఆ కథతోనే పవన్ కళ్యాణ్ మూవీని మైత్రీ సంస్థ నిర్మించాల్సి ఉంది. ఆ తరువాత కథ సరిగ్గా రెడీ అవ్వకపోవడంతో వెంటనే ఉన్న డేట్లను వేస్ట్ చేయొద్దని తేరి రీమేక్‌ను స్టార్ట్ చేశారు. అయితే ఇవన్నీ స్టార్ట్ అయ్యే లోపు ఎన్నికలు, ప్రచారం, గెలవడం, డిప్యూటీ సీఎంగా ఎదగడం అన్నీ జరిగిపోయాయి. దీంతో సినిమాలన్నీ పక్కకు వెళ్లిపోయాయి. ఇప్పుడు పవన్ కళ్యాణ్ డేట్లు దొరకడం గగనంగా మారిపోయింది.

ఈ క్రమంలో రీసెంట్‌గానే హరి హర వీరమల్లు సినిమాకు డేట్లు ఇచ్చాడు. మార్చిలో ఈ చిత్రం రిలీజ్‌కు రెడీగా ఉంది. అందుకే ముందుగా ఈ మూవీకి డేట్లు ఇచ్చాడు. ఆ తరువాత ఓజీ చిత్రానికి డేట్లు సమకూర్చేలా ఉన్నాడు. ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ మీద అందరికీ చాలా అనుమానాలున్నాయి. అసలు ఈ మూవీ ఉంటుందా? ఉంటే తేరీ రీమేక్ కథనే తీస్తారా? కథను మార్చుకుంటారా? అసలే రీమేక్‌లు బెడిసి కొడుతున్న ఈ తరుణంలో మళ్లీ అలాంటి రీమేక్‌ను ఆదరిస్తారా? అన్నది చూడాలి. ఇక తాజాగా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ హరీష్ శంకర్‌కు వింత రిక్వెస్ట్ పంపారు. పవన్ కళ్యాణ్‌ను ఎప్పుడూ ఆ జుబ్బాలో ఒకే క్యాస్టూమ్‌లో చూసి బోర్ కొడుతోంది.. నువ్వు అయినా చాలా స్టైలిష్‌గా, కొత్తగా చూపించు అన్నా అంటూ హరీష్ శంకర్‌కు ఓ ఫ్యాన్ రిక్వెస్ట్ పెట్టాడు. దానికి హరీష్ శంకర్ రిప్లై ఇస్తూ నవ్వేస్తాడు. సరే గుర్తు పెట్టుకుంటా అంటూ హహహ అనే నవ్వేశాడు.



# అది గిట్టనివాళ్ల పనే..

అల్లు అర్జున్ సంధ్య థియేటర్ ఘటనపై లేటుగా రియాక్ట్ అయిన అనసూయ లేటెస్ట్ కామెంట్స్‌తో హాట్ టాపిక్ అవుతున్నారు. అల్లు అర్జున్ నటించిన పుష్ప పార్ట్ 1, పార్ట్ 2 చిత్రాల్లో నటించిన అనసూయ.. ఆ సినిమాలో తన రోల్‌కి పెద్దగా ప్రాధాన్యత లేకపోవడంపై కూడా స్పందించారు. తాజా ఇంటర్వ్యూలో అనసూయ మాట్లాడుతూ.. 'పుష్ప పార్ట్ 1 రిలీజ్ అయినప్పుడు కూడా ఇదే మాట్లాడారు. నా రోల్ తక్కువ ఉంది.. ఇంకా ఎక్కువ ఉంటే బాగుండని. కానీ ఇప్పుడు పార్ట్ 2 వచ్చినప్పుడే దీనికంటే నీ రోల్ అందులోనే బాగుందని అంటున్నారు. దీని గురించి నేను ట్వీట్ కూడా చేశాను. పుష్ప అనేది కంటిన్యూ స్టోరీ. మూడు పార్ట్‌లు ఉంటుంది. నా రోల్ తక్కువగా ఉందని అంటున్నారంటే.. దాన్ని నేను కాంప్లిమెంట్‌లాగే తీసుకుంటాను.

ఎందుకంటే.. నన్ను ఎక్కువగా చూడాలని అనుకున్నారు కాబట్టి.. ఎంత చూసినా చూసినట్లు అనిపించడం లేదేమో అనుకుని హ్యాపీగానే ఫీల్ అయ్యా. కానీ ఒక సినిమా అనేది డైరెక్టర్ డ్రీమ్. పాపం పుష్ప సార్.. నన్ను ఆడిషన్స్‌కి పిలిచినప్పుడు నువ్వు ఎక్కువ ఎక్స్‌పెక్ట్ చేయకు.. రంగమ్మత్తలా ఉండదని ముందే చెప్పారు. మంగళం శీను అనే సునీల్ గారి వైఫ్ పాత్రకి ఒక క్యారెక్టర్ కావాలి. దానికి ఎవర్ని పడితే వాళ్లని పెట్టలేం కాబట్టి.. వెయిట్ ఉన్న నీలాంటి పర్సన్ కావాలి అని అన్నారు.

నాకు సుక్కూ సార్ అంటే గురు. ఆయన పట్ల నాకు ఎప్పుడూ కృతజ్ఞత ఉంటుంది. ఆయన పిలిచారంటే వెళ్లిపోతానంతే గుడ్డిగా. నా డ్రీమ్ ఏంటంటే.. అనసూయ ఏ పాత్ర అయినా బాగా చేయగలదు అని ప్రతి డైరెక్టర్ అనుకోవాలి. స్క్రీన్ స్పేస్ తగ్గిందంటే అది నా చేతుల్లో లేదు. అందరికీ ఇదొక గుణపాఠం. బన్నీ గారు దీని నుంచి చాలా నేర్చుకున్నారు. నెక్స్ట్ టైం ఎలా ఉండాలో తెలిసింది. ఆయన కావాలని అయితే చేయలేదు. అలాగని వాళ్లు కూడా కావాలని పడిపోయింది లేదు. రద్దీగా ఉండే ప్రదేశాలలోకి పిల్లలతో వెళ్లకూడదని చాలామందికి తెలిసింది. మన జాగ్రత్తలో మనం ఉండాలి. ఇది అందరికీ పెద్ద గుణపాఠం.



# ఇలా బర్త్‌డే విషెస్ చెప్తారా

కమెడియన్లు ఎంతోమంది వస్తుంటారు.. పోతుంటారు. కానీ చాలా కొద్ది మంది మాత్రమే ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా చిరంజీవిగా నిలిచిపోతారు. అలాంటి గొప్ప కమెడియన్లలో బ్రహ్మానందం ఒకరు. గత 40 ఏళ్లుగా ఆయన తన హాస్యంతో ఎంతోమందిని నవ్వించారు.. తన నటనతో కొన్నిసార్లు ఏడిపించారు.. ఇప్పటికీ దిగ్విజయంగా సినిమాలు చేస్తూ కొనసాగుతున్నారు. అలాంటి బ్రహ్మానందం ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్నారు. 69వ పడిలోకి అడుగుపెట్టిన బ్రహ్మీకి బర్త్‌డే విషెస్ వెల్లువగా వస్తున్నాయి. సెలబ్రెటీల విషయం పక్కన పెడితే సోషల్ మీడియాలో బ్రహ్మానందానికి వస్తున్న విషెస్ మాములుగా లేవు. ముఖ్యంగా ప్రతి రోజూ బ్రహ్మానందం ఫొటో లేకుండా మీమ్స్ క్రియేట్ చేయడం దాదాపు అసాధ్యమే. ఎందుకంటే ఆయన ఎక్స్‌ప్రెషన్స్, సినిమాల్లో చేసిన కామెడీ నుంచే మీమ్స్ క్రియేట్ చేసి ట్రోలర్స్ వీడియోలు చేస్తుంటారు. అందుకే తమ 'గాడ్ ఆఫ్ మీమ్స్' అంటూ బ్రహ్మీకి స్పెషల్ విషెస్ తెలియజేస్తున్నారు.


తాజాగా ఓ మీమర్ క్రియేట్ చేసిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఆర్ఆర్ఆర్ సినిమాలో రామ్ చరణ్ ఎంట్రీ సీన్‌ని తీసుకొని దాంట్లో బ్రహ్మానందాన్ని యాడ్ చేసి ఈ వీడియో ఎడిట్ చేశారు. బాద్‌షా సినిమాలో బ్రహ్మానందం కనిపించిన పోలీస్ పాత్రలో సీన్స్ ఇందులో యాడ్ చేసి నవ్వులు పూయించారు. ఈ వీడియో చూసి నెటిజన్లు బ్రహ్మీకి బర్త్‌డే విషెస్ చెబుతున్నారు.



అలానే బ్రహ్మానందం గురించి చిరంజీవి గతంలో మాట్లాడిన మాటలతో కూడా వీడియోలు వైరల్ అవుతున్నాయి. జన్మ జన్మలకి దోమగా పుడితే 10 దోమలని, కుక్కగా పుడితే పది కుక్కలని, ఇంకొక జంతువుగా పుడితే 10 జంతువులని నవ్వించే శక్తి భగవంతుడు నాకు ప్రసాదించాలని ఎప్పుడూ కోరుకుంటా అంటూ బ్రహ్మానందం గతంలో మాట్లాడిన వీడియోలు కూడా మీమ్స్ పేజీల్లో దర్శనమిస్తున్నాయి.

ఇన్నేళ్ల తన కెరీర్‌లో బ్రహ్మానందం ఎన్నో అద్భుతమైన పాత్రలతో ప్రేక్షకుల్ని మెప్పించారు. అయితే ఇటీవలి కాలంలో రెగ్యులర్ కమెడియన్ పాత్రలను బ్రహ్మీ తిరస్కరిస్తున్నారు. నటనకి స్కోప్ ఉన్న సీరియల్ పాత్రల వైపు మళ్లారు. అందులో భాగంగా చేసిన రంగమార్తాండ చిత్రంలో బ్రహ్మానందం నటన చూసి ఎంతోమంది ఆశ్చర్యపోయారు. ఎప్పుడూ నవ్వించే బ్రహ్మీ ఈ సినిమాలో తన నటనతో అందరినీ ఏడిపించేశారు. తాజాగా 'బ్రహ్మా ఆనందం' అనే చిత్రం ద్వారా ఆడియన్స్‌ని పలకరించబోతున్నారు. ఇందులో తన కుమారుడు రాజా గౌతమ్‌కి తాతయ్యగా నటించారు బ్రహ్మీ.

# మూడో పెళ్లికి సిద్ధమైన హీరో..?



బాలీవుడ్ స్టార్ నటుడు ఆమీర్ ఖాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లీడింగ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు. ఆయన్ని ముద్దుగా మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అని కూడా పిలుస్తుంటారు. లగాన్, గజినీ, పీకే, దంగల్‌తోపాటు ఎన్నో బ్లాక్‌బస్టర్ హిట్స్ అందించి సక్సెస్ రేంజ్‌లో ఉన్న ఈ స్టార్ పర్సనల్ లైఫ్‌లో మాత్రం అంత హ్యాపీగా లేడనే చెప్పాలి. ఇప్పటికే ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమీర్ వయసు 59 ఏళ్లు. ఈ క్రమంలోనే ఆమీర్ ముచ్చటగా మూడో పెళ్లిక సిద్ధమైనట్లు తెలిసింది. బెంగళూరుకు చెందిన ఓ మహిళతో ఆమీర్ ఖాన్ గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్నట్లు సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ఆమెను ఇటీవలే తన కుటుంబ సభ్యులకు కూడా పరిచయం చేసినట్లు టాక్. వీరి పెళ్లికి కుటుంబ సభ్యులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అన్నీ కుదిరితే అతి త్వరలోనే ఆమీర్ మూడోసారి పెళ్లి పీటలు ఎక్కనున్నట్లు నటుడి దగ్గరి వ్యక్తి ఒకరు చెప్పినట్లు జాతీయ మీడియాలో కూడా వరుస కథనాలు వస్తున్నాయి. 'ఆమీర్ బెంగళూరుకు చెందిన ఓ మహిళతో డేటింగ్‌లో ఉన్నారు. వారి గోప్యతను గౌరవించి వ్యక్తిగత వివరాలు వెల్లడించలేను. ఆమెను ఆమీర్ తన కుటుంబ సభ్యులందరికీ పరిచయం చేశాడు. ఆ మీటింగ్ చాలా బాగా జరిగింది' అంటూ సరదు వ్యక్తి చెప్పినట్లు మీడియా పేర్కొంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,